


# కుర్సీపై కమలం




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 17, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


## మేయర్‌గా కొలగాని.. కొలువుదీరిన కొత్త పాలకవర్గం



కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: ఉత్కంఠగా ఎదురు చూసిన కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక సోమవారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరుపున మేయర్ గా కొలగాని శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. రెండు రోజులుగా నగరంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న కరీంనగర్ మేయర్ ఎన్నిక సజావుగా నిర్వహించడంలో అధికారులు విజయవంత మయ్యారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో ఎలాంటి లోపాలు తలెత్త కుండా చర్యలు పోలీసు శాఖ చర్యలు తీసుకుంది..

2లో



## ప్రజల సహకారంతోనే గెలుపు సాధ్యమైంది..

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

## మెట్‌పల్లిలో రసవత్తర రాజకీయం

- మున్సిపల్ చైర్మన్‌గా మైలారపు లింబాద్రి ఎన్నిక
- అనూహ్యంగా బిజెపి కౌన్సిలర్ మద్దతు
- చేతికి మట్టి అంటకుండా బిఆర్ఎస్ సహకారం..!
- బిజెపి జిల్లా అధ్యక్షుడి ఇంటిపై కార్యకర్తల దాడి



2లో

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి మున్సిపాలిటీలో సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో రసవత్తర రాజకీయం నాటకీయంగా జరిగింది. అనూహ్యంగా బిజెపి కౌన్సిలర్ మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన 17వ వార్డు కౌన్సిలర్ మైలారప్ప లింబాద్రి చైర్మన్ గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా ఒకటో వార్డు కు చెందిన ఓంకార్ నవీన్ ఎన్నికయ్యారు. పట్టణంలోని 26 వార్డులలో పది బిజెపి గెలుపొందగా, ఆరు కాంగ్రెస్, ఆరు బిఆర్ఎస్, నలుగురు ఇండిపెండెంట్ లు గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ నుండి మైలారప్ప లింబాద్రి చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆరుగురు, ఇండిపెండెంట్ అభ్యర్థులు నలుగురు మద్దతుతో పదిమంది చేతులెత్తి మద్దతు తెలిపారు.













# మెట్‌పల్లిలో రసవత్తర రాజకీయం

## మున్సిపల్ చైర్మన్‌గా మైలారపు లింబాద్రి ఎన్నిక

## అనూహ్యంగా బిజెపి కౌన్సిలర్ మద్దతు

## చేతికి మట్టి అంటకుండా బిఆర్ఎస్ సహకారం..!

## బిజెపి జిల్లా అధ్యక్షుడి ఇంటిపై కార్యకర్తల దాడి

## సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి మున్సిపాలిటీలో సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో రసవత్తర రాజకీయం నాటకీయంగా జరిగింది. అనూహ్యంగా బిజెపి కౌన్సిలర్ మద్దతుతో కాంగ్రెస్ పార్టీకి చెందిన 17వ వార్డు కౌన్సిలర్ మైలారపు లింబాద్రి చైర్మన్ గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా ఒకటో వార్డు కు చెందిన ఓంకార్ నవీన్ ఎన్నికయ్యారు. పట్టణంలోని 26 వార్డులలో పది బిజెపి గెలుపొందగా, ఆరు కాంగ్రెస్, ఆరు బిఆర్ఎస్, నలుగురు ఇండిపెండెంట్ లు గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ నుండి మైలారపు లింబాద్రి చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆరుగురు,ఇండిపెండెంట్ అభ్యర్థులు నలుగురు మద్దతుతో పదిమంది చేతులెత్తి మద్దతు తెలిపారు. అనూహ్యంగా బిజెపి 18 వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ కూడా కాంగ్రెస్ అభ్యర్థి మైలారం లింబాద్రికి మద్దతు తెలుపుతున్నట్లు చేతులెత్తి తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి 11 మంది మద్దతు లభించాయి. బిజెపి చైర్మన్ అభ్యర్థిగా ఏడవ వార్డు కౌన్సిలర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ ను ప్రకటించగా 9 మంది కౌన్సిలర్లు చేతులెత్తి మద్దతు తెలిపారు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన 24 వ వార్డు కౌన్సిలర్ పూదరి జ్యోతి సుధాకర్ ను చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించగా ఎమ్మెల్యే తో కలిసి ఏడు ఓట్లు లభించాయి. ఎన్నికల అధికారులు అత్యధిక మద్దతు11 ఓట్లు లభించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైలారపు లింబాద్రిని చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో చైర్మన్ గా మైలారపు లింబాద్రి ఎన్నికయ్యారు. అనంతరం ఒకటో వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ఓంకారి నవీన్ వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. దీంతో రెండు పదవులు కాంగ్రెస్ కే లభించాయి.

### బిఆర్ఎస్ నాటకీయ రాజకీయం..!

బిఆర్ఎస్ పార్టీకి చైర్మన్ ఎన్నికకు కావలసిన కౌన్సిలర్లు లేకున్నా గాని మెట్పల్లి బల్దియా పీఠం బిజెపికి దక్కకూడదని ఉద్దేశంతో..! తమ కౌన్సిలర్లు ఎక్కడ జారిపోతారని జాగ్రత్తగా, నాటకీయంగా రసవత్తర రాజకీయం నడిపారు. మనసులో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని ఉన్నాగాని..? కాంగ్రెస్ పార్టీకి బహిరంగంగా మద్దతు తెలిపితే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకటేనని ప్రచారం అవుతుందని భావించి..! చైర్మన్ ఎన్నికల్లో దూరంగా ఉండాలని భావించారు.కానీ కాంగ్రెస్ పార్టీకి బిజెపి కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ మద్దతు తెలుపుతున్నారని సమాచారం రావడంతో... బిఆర్ఎస్ కౌన్సిలర్లు జారిపోకుండా ఉండేందుకు అనూహ్యంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తన ఆరుగురు కౌన్సిలర్లను మధ్యాహ్నం



మున్సిపల్ కార్యాలయానికి తీసుకువెళ్లి చైర్మన్ ఎన్నికల్లో పాల్గొన్నారు. తమకు చైర్మన్ పదవి దక్కదని తెలిసి కావాలని.... నాటకీయంగా చైర్మన్ అభ్యర్థిగా పూదరి జ్యోతి సుధాకర్ ను నిలబెట్టారు. మూడు పార్టీల్లో కాంగ్రెస్ వైపే మెజార్టీ ఉండటంతో చేతికి మట్టి అంటకుండా..! బిజెపిని అడ్డుకున్నారని పట్టణంలో ప్రచారం జరుగుతోంది.

### బిత్తర పోయిన బిజెపి..!

పరోక్షంగా బిఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతు తో తమకే చైర్మన్ పీఠం దక్కుతుందని భరోసాతో ఉన్న బిజెపి నేతలకు దిమ్మతిరిగే షాకింగ్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో చోటు చేసుకుంది. ఒకరోజు ముందే బిజెపి కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ కాంగ్రెస్ వైపు వెళ్ళాదని తెలుసుకున్న బిజెపి నేతలు తెరవాటుగా బిఆర్ఎస్ కౌన్సిలర్లతో బేరసారాలు ఆడారు..! మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సమయంలో తమకే మద్దతు లభిస్తుందని బిజెపి నేతలు ధీమాతో ఉన్నారు. అకస్మాత్తుగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నూతనంగా ఎన్నికైన తన కౌన్సిలర్ అభ్యర్థులతో వెళ్లి బిఆర్ఎస్ తరపున చైర్మన్ అభ్యర్థిగా పూదరి జ్యోతిని నిలపగా బిజెపి కౌన్సిలర్లు కంగుతిన్నారు. తమ బిజెపి కౌన్సిలర్ కాంగ్రెస్కు మద్దతు తెలపడం తో... నాటకీయ పరిణామాలతో అవక్కయ్యారు..!

### బిజెపి జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి

బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ఇంటి పై బిజెపి కార్యకర్తలు దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. బిజెపి విప్ జారీ చేయడంలో ఆలస్యం చేసినందుకు జిల్లా అధ్యక్షుడు ఇంటిపై దాడి చేసినట్లు తెలిసింది.

### పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి : నూతన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

మెట్ పల్లి పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మైలారం లింబాద్రి తెలిపారు. పట్టణంలోని 26 వార్డులలో అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన కౌన్సిలర్లకు, రాజకీయ నాయకులకు, తన శ్రేయోభిలాషులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావుకు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

# కుర్చీ పై కమలం

## మేయర్‌గా కొలగాని.. కొలువుదీరిన కొత్త పాలకవర్గం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: ఉత్కంఠగా ఎదురు చూసిన కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక సోమవారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరుపున మేయర్ గా కొలగాని శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. రెండు రోజులుగా నగరంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న కరీంనగర్ మేయర్ ఎన్నిక సజావుగా నిర్వహించడంలో అధికారులు విజయవంతమయ్యారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు పోలీసు శాఖ చర్యలు తీసుకుంది..

### మేయర్ గా కొలగాని :

ఎబివిపి కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదిగిన కొలగాని శ్రీనివాస్ తెలంగాణలో మొట్ట మొదటి బీజేపీ పార్టీ మేయర్ ఎన్నికైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నుండి మేయర్ అభ్యర్థిగా ఆకుల నర్మద, డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా హీనా అఫ్రీన్ బరిలో నిలిచారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అక్షరమాల ఆర్డర్ లో మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థుల ఎన్నిక కొనసాగింది. మొదటగా కాంగ్రెస్ పార్టీ నుండి మేయర్ అభ్యర్థి ఆకుల నర్మదను కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ అంజన్ కుమార్ వైద్యుల ప్రతిపాదించగా, గుమ్మడి రాజ్ కుమార్ బలపరిచారు. ఓటింగ్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ చెందిన 14 సభ్యులు, 3 ఇండిపెండెంట్ సభ్యులు, 3 ఎంఐఎం సభ్యులు, 1 ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుడు ప్లకార్డులు ఎత్తి ఓటు హక్కు వినియోగించుకోగా, మొత్తం 21 మంది సభ్యుల మద్దతు కాంగ్రెస్ కు లభించింది. భారతీయ జనతా పార్టీకి చెందిన మేయర్ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్ ను మాసం గణేష్ ప్రతిపాదించగా, పెద్దపల్లి శ్రీలేక బలపరిచారు. 30 మంది బీజేపీ పార్టీ సభ్యులు, 3 స్వతంత్రులు, 1 ఎక్స్ అఫీషియో మెంబర్ ప్లకార్డులు ఎత్తి ఓటు హక్కు వినియోగించుకోగా, 34 ఓట్ల మద్దతు లభించింది. డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా యాదగిరి సునీల్ రావు పేరును సోమిడి వేణు ప్రతిపాధించగా, బండారి వేణు బలపరిచారు.అందులో 30 బీజేపి, 3 స్వతంత్రులు, 1 ఎక్స్ అఫీషియో మెంబర్ ఓటు వినియోగించుకోగా 34 ఓట్ల మద్దతు లభించింది. కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ మేయర్ అభ్యర్థి హీనా అఫ్రీన్ ను కార్పోరేటర్ గంట శ్రీనివాస్ ప్రతిపాదించగా, కల్లెపల్లి శారధ బలపరిచారు. 14మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు, 3 ఇండిపెండెంట్, 3 ఎంఐఎం, 2 ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించి ఓటు వేయగా, 22 మంది సభ్యుల మద్దతు లభించింది. మెజారిటీ ఓట్లు బీజేపీ పార్టీ అభ్యర్థులకు లభించగా, అథారిటీ ఆఫీసర్ మహేశ్వర్ మేయర్ గా కొలగాని శ్రీనివాస్ ను, డిప్యూటీ మేయర్ గా యాదగిరి సునీల్ రావు ను ప్రకటించారు. మొత్తం 66 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలలో 9 మంది బీఆర్ఎస్ పార్టీ సభ్యులు, ఎన్నికలో ఓటుకు దూరంగా ఉన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల అనంతరం మేయర్ గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన యాదగిరి సునీల్ రావులను ప్రమాణ స్వీకారం చేయించారు.

### కొలువుదీరిన కొత్త పాలకవర్గం :

రాష్ట్ర వ్యాప్తంగా తారాస్థాయికి చేరిన కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ఉత్కంఠకు తెరదించుతూ నూతన అభ్యర్థుల ప్రమాణ స్వీకారం ముగియడంతో కొత్త పాలకవర్గం కొలువుదీరింది. కరీంనగర్ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో కలెక్టర్ పమేలా సత్పతి, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, అబ్జర్వర్లు జితేందర్ రెడ్డి, మనోహర్ సమక్షంలో పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తెలుగు అక్షర మాల ఆర్డర్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం, ఇండిపెండెంట్, ఫార్వర్డ్ బ్లాక్ కు చెందిన 66 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉదయం 11:30 నుండి 12:30 వరకు ప్రమాణ స్వీకారం జరగగా, 12:30 గంటలకు మేయర్, డిప్యూటీ మేయర్ల పరోక్ష ఎన్నిక కొనసాగింది. ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎక్స్ అఫీషియో మెంబర్ గా హాజరై తమ ఓటును వినియోగించుకున్నారు. ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ ఎక్స్ అఫీషియో మెంబర్లు కాగ వారి ఓటుకు దూరంగా ఉన్నారు. బండి సంజయ్ కుమార్ నూతనంగా ఎన్నికైన మేయర్,డిప్యూటీ మేయర్ లకు శుభాకాంక్షలు తెలిపి, ఎన్నికలో మద్దతు తెలిపిన కోరం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.కరీంనగర్ నగరపాలక సంస్థ ను మరింత అభివృద్ధి చేయాలనీ, పాలకవర్గ సభ్యులంతా నగర ప్రజలకు అందించే సేవలో పాల్గొని కరీంనగర్ అభివృద్ధి కి సహాకరించాలని బండి సంజయ్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సిరిసిల్ల మున్సిపల్

# చైర్‌పర్సన్‌గా జిందం కళా చక్రపాణి

### – వైస్ చైర్మన్ గా దార్ల సందీప్ ఎన్నిక

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్‌గా జిందం కళ చక్రపాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన జిందం కళ చక్రపాణి గత ఐదు సంవత్సరాల పాటు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పని చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఎలాంటి సమస్యలైన ఎదుర్కొనేందుకు ధీటైన వ్యక్తిని ఎంపిక చేయాలనే ఉద్దేశ్యంతో చైర్‌పర్సన్‌గా జిందం కళ చక్రపాణిని కెటిఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు సోమవారం సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్డిఓ వెంకటేశ్వర్లు గెలుపొందిన అభ్యర్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో బిఆర్ఎస్ చైర్‌పర్సన్ అభ్యర్థి జిందం కళాను కౌన్సిలర్ రాంబాబు ప్రతిపాదించగా మరో కౌన్సిలర్ దొంతినేని కళ్యాణి అశోక్‌రావు బలపర్చారు. జిందం కళ చక్రపాణికి బిఆర్ఎస్‌కు చెందిన 27 మంది కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర అభ్యర్థి బొలగం వైష్ణవి నాగరాజులు మద్దతు తెలిపారు. దీంతో జిందం కళ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ఆర్డిఓ వెంకటేశ్వర్లు ప్రకటించారు. అనంతరం చైర్‌పర్సన్ కళతో ప్రమాణ స్వీకారం చేయించి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి చెందిన దార్ల సందీప్‌ను వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. బిఆర్ఎస్ తరపున సందీప్ పేరు ఒక్కటే రావడంతో వైస్ చైర్మన్‌గా సందీప్ ఎన్నికైనట్లు తెలిపారు. కాగా సీనియర్ కౌన్సిలర్ బుర్ర నారాయణ గౌడ్ వైస్ చైర్మన్‌గా బిఆర్ఎస్ చెప్పినప్పటికి సమావేశానికి ముందే దార్ల సందీప్ పేరు తెరపైకి రావడంతో బుర్ర నారాయణ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక కాగానే గెలుపొందిన కౌన్సిలర్లు, చైర్‌పర్సన్‌లు ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎలాంటి గొడవలు జరుగకుండ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ప్రజల సహకారంతోనే గెలుపు సాధ్యమైంది.

## రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త. ధర్మపురి ప్రజల సహకారంతోనే మున్సిపల్ ఎన్నికల్లో 15 కు 15 సీట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నూతన పాలకవర్గం ఎన్నిక నిర్వహించిన అనంతరం చైర్ పర్సన్ , వైస్ చైర్మన్ లతో పాటు కౌన్సిలర్లతో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2009 నుండి ఇక్కడే ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తూ వచ్చానని, ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిని అయ్యానని అన్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ పదవిని వేముల నాగలక్ష్మి తో పాటు సంగనభట్ల సంతోష్ ఆశించారని, దాంతో మొదటి రెండు సంవత్సరాలు నాగలక్ష్మి చైర్పర్సన్ గా కొనసాగుతుందని, తదుపరి మూడు సంవత్సరాలు సంతోష్ కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే తనకు వెన్నంటి ఉన్న కాంగ్రెస్ నాయకుడు సంగనభట్ల దినేష్ కు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రజలు కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల తమకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. నూతన పాలకమండలి సభ్యులందరూ కలిసి పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# వలసవాదులను ప్రోత్సహిస్తున్నారా

ఆవకాశవాదుల మాటలు ఎందుకు వింటున్నారో తెలియడం లేదు

ఇంకా ఎంతకాలం ఈ వేధింపులు భరించాలి

జగిత్యాల కాంగ్రెస్‌పై ఎమ్మెల్యేకు పవర్ ఆఫ్ అటార్నీ రాసిచ్చారా

పార్టీ కోసం పని చేసిన వారి కి పదవులు ఇవ్వరా.

కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ ఆదిపత్యం ఏంటీ అర్థం కావడం లేదు

బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే ఆధిపత్యం కింద

కాంగ్రెస్ నాయకులు పనిచేయాలా

ఈ అవమానాలు ఎంతకాలం భరించాలి..

మమ్మల్ని ఎందుకు ఇంత మానసిక క్షోభకు గురి చేస్తున్నారు

జీవన్ రెడ్డిని ఒంటరిగా చేయడమే ఎమ్మెల్యే లక్ష్యంగా ఉంది

మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వలసవాదులు , అవకాశవాదులను ప్రోత్సహిస్తూ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నాయకత్వం కింద కాంగ్రెస్ నాయకులు పనిచేయడం ఎంతవరకు సమంజసం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ కు సంబంధం లేని బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే సంజయ్ జోక్యం తో మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలు తమ హక్కులు కోల్పోయారు ఇది ఎంతవరకు సమంజసం అన్నారువిధిలేని పరిస్థితిలో కాంగ్రెస్ గతంలో ఓడిపోయిన కార్యకర్తలు స్వతంత్రులుగా బరిలో నిలిచారు. వారికి ప్రచారం నిర్వహించిన నువ్వు అన్నారుజగిత్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో 23 మంది బీ ఫారం మీద గెలిచారు. మరో ఇద్దరి ఏం ఐ ఎం సభ్యుల మద్దతు ఉంది అన్నారుఎమ్మెల్యే ప్రతిపాదించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేసి స్వతంత్రులు 9 మంది గెలిచారు ఉన్నారుపార్టీ కోసం పనిచేసిన వారికి పదవి ఇవ్వాలని, అవకాశవాదులకు అవకాశం ఇవ్వవద్దని, ఏవిధమైన బేరసారాలకు పాల్పడకూడదని పేర్కొన్నా ఇట్టి విషయాలు పట్టించుకోలేదన్నారుపార్టీకి కట్టుబడి ఉన్నామని స్పష్టంగా పేర్కొన్నాప్పటికీ అయిన ఎమ్మెల్యే మరో నలుగురును క్యాంపు కు తరలించారు. అన్నారుప్రభుత్వం మారినా.. గెలిసిన ఓడినా పార్టీ కోసం పని చేసిన వారికి పదవి ఇవ్వాలని కోరినా అన్నారుఛైర్పర్సన్ పదవి కోసం మాత్రమే ప్రతిపాదన చేసిన..వైస్ ఛైర్పర్సన్ నియామకం గురించి చర్చించలేదు అన్నారుఇంతకు దిగజారిస్తారా అని ప్రశ్నించిన..జగిత్యాల మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కు వ్యక్తిగతంగా వ్యతిరేకత కాదు.. పార్టీని కోసం పని చేసిన వారి కి కేటాయించాలని కోరిన అన్నారుజనవరి 25 న ఎమ్మెల్యే సంజయ్ ను సమాండ్ల శ్రీనివాస్ కలిశారు నెలరోజులు కాకముందేబీ ఫామ్ ఇచ్చారు అన్నారుపార్టీని నమ్ముకున్న వారికి కాకుండా వలస వాదులకు ఛైర్పర్సన్ పదవి ఇవ్వడం ఏవిధంగా జీర్ణించుకోవాలి..అని ప్రశ్నించారు.బీ ఫామ్ ఇవ్వడమే సరికాదు అంటే ఛైర్పర్సన్ పదవి కట్టబెట్టడంకార్యకర్తలను తీవ్ర మనోవేదనకు గురి చేస్తోంది అన్నారు ఎమ్మెల్యే సారథ్యంలో కొనసాగెట్టు ఉంటేనీ పార్టీ లో ఉండండి అనే విధంగా ఉంది అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు గౌరవించాలి అన్నారుజగిత్యాల లో సంజయ్ కు పవర్ ఆఫ్ అట్టర్నీ రాసిచ్చిన్నారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల కాపాడకుండా..మనో వేదన.. అనుభవిస్తూ.. ఎంతకాలం కొనసాగుతా అని బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే ఆధిపత్యంలో కాంగ్రెస్ పార్టీ లో కొనసాగాలన..అవేదన వ్యక్తం చేశారు.వలసవాదులను మా నెత్తిమీద రుద్దడం ఏమిటి అన్నారు మా ఆత్మ గౌరవం ఏమి కావాలి..జగిత్యాల లో కాంగ్రెసు జెండా ఎగురవేశామని సంబురపడటమా వేరే జెండా ఎగురవేశమని సంబరా పడడమా అర్థం కావడం లేదుచొక్కరవు ఆధ్వర్యంలో 1984 డిసెంబర్ లో నేను కాంగ్రెస్ లో చేరి నాను.ఏమన్న అంటే సంజయ్ కాంగ్రెస్ మాది అంటడు..మరి 20 ఏళ్లు ఎక్కడ బతికినావ్ చెప్పాలి అన్నారుమమల్ని ఎందుకు గోస పోసుకుంటున్నావ్ చెప్పాలి అన్నారుఅభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి చేయడంతప్పు కాదు.. బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటున్నావు. ఇది మాత్రం తప్పు అన్నారుఒక రాజకీయ పార్టీ నుండి ఎంపికై, ఇంకో రాజకీయ పార్టీ లో జోక్యం చేసుకోవడం, అంటకగటం ఏమిటి అని ప్రశ్నించారుజగిత్యాల రాజకీయాలతో రాజ్యంగంలో 10 షెడ్యూలో మరో ఆర్టికల్ చేర్చాల్సిన అవసరం ఉన్నట్టు ఉంది అని ఎద్దేవా చేశారుఈ అవమానాలు ఎంతకాలం భరించాలి చెప్పాలి అన్నారు15 వార్డులో స్వతంత్ర అభ్యర్థిని నిలబెట్టి, యూత్ కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు ఇది కరెక్టేనా అన్నారునీ పుణ్యమా అని..బీ ఫామ్ తీసుకున్న వారికి ప్రచారం చేయలేకపోయినా ఇది నీ పుణ్యమే అన్నారునేను ప్రచారం చేస్తే ఇంకా కొన్ని సీట్లు గెల్చేవి అన్నారుప్రచారం చేయలేకపోవడం తో ఎంతో మానసికంగా క్షోభ అనుభవించిన అన్నారుకాంగ్రెస్ కు వ్యతిరేకముగా ఎక్కడా మాట్లాడలేదు అన్నారుఈ వేధింపులు ఇప్పటితో ముగిసేవి కావు. ఎమ్మెల్యే ఉన్నంత కాలం ఉంటాయి అన్నారు.ఇంత ఆత్మ క్షోభ అనుభవిస్తూ.. కొనసాగటం ఎలా అని ఊహించుకోలేకపోతున్న. అని ఆవేదన వ్యక్తం చేశారునేను వ్యక్తిగతంగా ఏమి కోరుకోవడం లేదు..వైస్ ఛైర్పర్సన్ కి ఛైర్పర్సన్ పదవి ఇస్తే సంతోషించేవాడిని అన్నారు.జీవన్ రెడ్డిని ఒంటరిని చేయడమే ఎమ్మెల్యే లక్ష్యంగా కనపడుతుంది అన్నారుటికెట్ రాని కోసం కొట్లాడి గెలిపించిన..అభ్యర్థులను బెదిరించి, తీసుకెళ్లినా, వారి మనసు జీవన్ రెడ్డి తో ఉంటది అన్నారు. అభివృద్ధి అనేది పౌర హక్కు..గత ప్రభుత్వం హయంలో తెలంగాణ అర్బన్. ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కింద 60 కోట్లు వచ్చినాయి అన్నారు నేను మామిడి మార్కెట్ ఏర్పాటు చేసిన..విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేసిన అన్నారు అభివృద్ధి రెండు రకాలుగా ఉంటది.. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చేపట్టేది..ప్రత్యేక నిధులతో చేసేది.. ప్రత్యేకంగా న్యాక. కేంద్రం, జే ఎన్ టి యు కలశాల,వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసిన అన్నారు పార్టీ ఫిరాయిస్తేనే అభివృద్ధి జరుగుతుందా..అని నిలదీశారు.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయం లో జగిత్యాల. పట్టణానికి 25 కోట్లు కేటాయించి, ఫిల్టర్ బెడ్ నిర్మించి, నిరంతరం నీరు సరఫరా చేసిన అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్ళల్ల కట్టే అడ్డం పెట్టీ మా హక్కులు కొల్లగొడుతున్నావ్..జగిత్యాల అభివృద్ధినీ అడ్డుకుంటున్నావు అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను విమర్శించారు. ఈ ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ కొత్త మోహన్ జితేందర్ యాదవ్ దుర్గయ్య గంగాధర్ రమేష్ స్వామి రెడ్డి, రఘువీర్ గౌడ్ గుండా మధు తదితరులు పాల్గొన్నారు

# సొంత పార్టీ నాయకుల వెన్నుపోటు వల్లే ఓడిపోయాను

బత్తిని శ్రీనివాస్ గౌడ్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన తన ఓటమికి కాంగ్రెస్ పార్టీలోని కొందరు నాయకుల వెన్నుపోటు రాజకీయాలే కారణమని బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. సోమవారం 8 ఇంక్లైన్ కాలనీ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు తనకు టికెట్ లభించిందని, అయితే పార్టీలో ఉంటూనే కొందరు నేతలు బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేశారని మండిపడ్డారు. డివిజన్ ప్రజలు తనను ఆదరించినప్పటికీ, ఈ నాయకుల కుట్రల వల్లే ఓటమి ఎదురైందని, ఈ విషయాన్ని ఇప్పటికే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. గెలిచిన అభ్యర్థి అహంకారంతో ఉండకుండా డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచిస్తూ.. తాను ఓడిపోయినా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పోగుల వీరారెడ్డి, బూడిద సమ్మయ్య, రంగు రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పండుగపూట పట్టపగలు చోరీ

గుంజపడుగులో నాలుగున్నర తులాల బంగారం అపహరణ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మహా శివరాత్రి పండుగ రోజునే పట్టపగలు చోరీ ఘటన చోటుచేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన చుక్క మమత తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఉదయం దుబ్బ రాజన్న ఆలయానికి స్వామివారి దర్శనానికి వెళ్లారు.మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండటం గమనించి ఆందోళన చెందారు.ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా, గుర్తుతెలియని వ్యక్తులు స్క్రూ డ్రైవర్ సహాయంతో బీరువా తలుపులు పగులగొట్టి అందులో ఉన్న సుమారు నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు అపహరించినట్లు గుర్తించారు. వెంటనే బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. పండుగ సమయంలో కూడా ఇలాంటి ఘటనలు జరగడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు గ్రామాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

ధర్మారంలో విషాదం మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం నిజామాబాద్ జిల్లాలో పొలంలో పడి ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసులు,బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మల్లెబోయిన మహేష్(34) స్థానికంగా మత్స్య కార్మికుడిగా చేపలు పట్టుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో మహేష్ ఆదివారం కోనరావుపేటలోని అక్క సుతారి భాగ్యలక్ష్మి ఇంటికి వెళ్లి వస్తానని తన భార్య లావణ్యకు చెప్పి వెళ్ళాడు. అక్కడి నుండి తిరిగి సాయంత్రం 3 గంటల ప్రాంతంలో ధర్మారం బయలుదేరాడు. కానీ మహేష్ కు రాత్రి అయిన ఇంటికి రాకపోయేసరికి ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానంతో కుటుంబ సభ్యులకు , స్నేహితులకు తెలుపడంతో వారు మహేష్ కోసం గాలించగా నిజామాబాద్ శివారులోని ఎల్లమ్మ టెంపుల్ సమీపంలో బైక్ ఒడ్డు పక్కన పడగా,మహేష్ పొలంలో బోర్ల పడి చనిపోయి ఉన్నాడు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి చూడగా విగత జీవిగా ఉన్నాడు.మహేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబసభ్యుల రోదనలు,డాడీ లే డాడీ అంటూ తన ఇద్దరు చిన్నారుల రోదనలను చూసిన పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. తన భర్త మృతిపై అనుమానం ఉందని మృతుని భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతునికి భార్య లావణ్య కుమారుడు శ్రీ చరణ్ కూతురు షన్విత లు ఉన్నారు. మహేష్ డెడ్ బాడీని గల్ఫ్ లో ఉన్న తన అన్న వచ్చేవరకు ఫ్రీజర్ లో ఉంచారు. మృతుని అన్న రాగానే మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగళ వెంకన్న లు కోరారు.

# దుబ్బరాజన్నను దర్శించుకున్న మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

సారంగాపూర్ ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలంలోని పెంబట్లకోనాపూర్ గ్రామంలో దుబ్బ రాజన్న జాతర ఉత్సవాల నేపథ్యంలో సోమవారం మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ దంపతులు దుబ్బ రాజన్న దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారితో నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కోరుట్ల మున్సిపల్ లో కొలువుదీరిన మున్సిపల్ నూతన పాలకవర్గం

**మున్సిపల్ చైర్ పర్సన్ గా వసంత,**

**వైస్ చైర్మన్ మహ్మద్ షాహిద్ ఉల్ అహద్**

**కోరుట్ల, ప్రభాతవార్త :**





కోరుట్ల మున్సిపల్లో నూతన పాలక వర్గం సోమవారం కొలువుదీరింది. మున్సిపల్ సమావేశ మందిరంలో సాగిన కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా 13వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన తిరుమల వసంత (కాంగ్రెస్), 30 వార్డు అభ్యర్థిగా గెలుపొందిన మహ్మద్ షాహిద్ ఉల్ అహద్ (కాంగ్రెస్) వైస్ చైర్మన్గా కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి, కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి సమక్షంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో 18 మంది కాంగ్రెస్, 8 మంది బిఆర్ఎస్, 8గురు బీజేపీ, ఒక స్వతంత్ర్య సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన తిరుమల వసంత పేరును 17వ వార్డుకు చెందిన సోగ్రాబీ ప్రతిపాదించారు. 14వ వార్డుకు చెందిన రెంజర్ల కల్యాణి (కాంగ్రెస్) బలపరచడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన 18





మంది సభ్యులు, ఒక స్వతంత్ర సభ్యుడు చేతులెత్తి అంగీకారం తెలిపారు. వైస్ చైర్మన్ గా మహ్మద్ షాహిద్ ఉల్ అహద్ (కాంగ్రెస్) పేరును 18వ వార్డుకు చెందిన అబ్దుల్ రహీం (కాంగ్రెస్) ప్రతిపాదించగా, 12వ వార్డుకు చెందిన గడ్డమీది పవన్ (కాంగ్రెస్) బలపర్చడంతో మిగిలిన 18 మంది కాంగ్రెస్ సభ్యులు, స్వతంత్ర్య సభ్యుడు ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. కోరుట్ల మున్సిపల్లో 33 వార్డులు ఉండగా, కాంగ్రెస్ 18 స్థానాల్లో గెలుపొంది కోరంకు కావాల్సిన మెజారిటీ దక్కించుకుంది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, డీఈఈ సురేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

**... చైర్పర్సన్గా ఎర్నేని కుసుమ,**

**వైస్ చైర్మన్గా దేవరపల్లి మల్లీశ్వరి..**

**కోదాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**




కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై ఏర్పడిన ఉత్కంఠ ఎట్టకేలకు సోమవారం వీడింది. కోదాడ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ గా ఎర్నేని కుసుమ కుమారి నీ, వైస్ చైర్ పర్సన్ గా దేవరపల్లి మల్లీశ్వరిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. కోదాడ మున్సిపల్ పరిధిలో 35 వార్డులు ఉన్నాయి. కాగా 3 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పట్టణ ఓటర్లు 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీకి, 5 వార్డులలో స్వతంత్ర అభ్యర్థులకు, 3 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులకు విజయాన్ని కట్టబెట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం దక్కాలంటే మ్యాజిక్ ఫిగర్ 18 రావాల్సి ఉండగా కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ రావడంతో కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. అంతేకాకుండా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దీంతో కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. కాగా హైదరాబాద్ శిబిరం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వయంగా బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. 35 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపాలిటీలో చైర్పర్సన్ పదవికి ఎర్నేని కుసుమ పేరును 14 వ వార్డు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, 15 వ వార్డు కౌన్సిలర్ షఫీ బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి దేవరపల్లి మల్లీశ్వరి పేరును 19 వ వార్డు కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా, 27 వ వార్డు కౌన్సిలర్ షాబుద్దీన్ బలపరిచారు. ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ అభివృద్ధికి పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూచించారు. డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల నాయకత్వంలో కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని నూతనంగా ఎన్నికైన చైర్మన్ తెలిపారు. ఎన్నికల అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

# శాంతినగర్ లో మహాశివరాత్రి పర్వదినాన ఘనంగా అన్నదానం

**అనంతగిరి ఫిబ్రవరి 16 ప్రభాత వార్త:**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో సోమవారం శివాలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని హిందువులు,ముస్లింలు కలిసి ఇరుమతాల వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించ డం విశేషం.ఈ కార్యక్రమంలో భాగంగా బద్ధం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికత భావనకు మతాలు అవసరం లేని విధంగా గ్రామంలో మహాశివరాత్రి సంబరాలు జరుపుకోవడం అదృ ష్టంగా భావిస్తున్నామని అన్నారు.ప్రతి ఏడు శివరాత్రి పర్వదినాన గ్రామంలో సంబరాలు నిర్వహించుకుంటున్నామని, హిందువులు ముస్లింలు కలిసి అన్నదమ్ముల మాదిరిగా ఐకమత్యంగా పండుగ నిర్వహించుకుంటు ఉంటామని ఆయన అన్నారు.అన్నదాన కార్యక్రమానికి ముస్లిం సోదరులు తమ వంతు సాయంగా విరాళాల రూపంలో సహకరించడం పట్ల ఆయన ఆనంద వ్యక్తం.భిన్నత్వంలో ఏకత్వం అనే మాటకు శాంతినగర్ గ్రామం నిలిచిందన్నారు. అనంతరం గ్రామంలోని ముస్లింలతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు వారితోపాటు ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని వారు ఆస్వాదించారు ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఆలయంలో పూజ నిర్వహిస్తున్నామని కోలాట బృందాలతో భజన కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు.గ్రామంలో మాదిరిగానే ప్రతి ఒక్కరూ హిందూ ముస్లిం అని విభేదం లేకుండా సర్వమత సమ్మేళనంగా ఉన్నటువంటి భారతదేశంలో ఏకధాటిగా మెలగాలని ఆయన కోరుకున్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాడకుప్పల ఉమా మల్లయ్య,లకారం సర్పంచ్ ఆళ్ళ నవ్య సురేందర్ రెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ గరిడేపల్లి ఉమా చంద్రయ్య,మొగలాయి కోట మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి, రాజమోహన్ రెడ్డి,గాయం నరేందర్ రెడ్డి,రామకోటయ్య, బద్దం వెంకటరెడ్డి రెడ్డి, కరిశ దాసు,ఆక్స్ఫర్డ్ టైలర్ పాష,లాల్ సాహెబ్,ఖాసీం,గ్రామ పెద్దలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త



### మున్సిపల్ అధ్యక్షురాలు తిరుమల వసంత బయోడేటా



..పేరు: తిరుమల వసం

భర్త పేరు: తిరుమల గంగాధర్

తల్లిదండ్రులు: కుంట లచ్చయ్య, లలిత,

కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామం.

పుట్టిన తేది: జనవరి 01, 1981

చదువుః ఆరవ తరగతి

రాజకీయ, కుటుంబ నేపథ్యం: తండ్రి కుంట లచ్చయ్య, కోరుట్ల పీఏసీఎస్ విశ్రాంత సీఈవోగా పని చేశారు. భర్త తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడుగా, 1995 నుండి కాంగ్రెస్ కార్యకర్తగా కొనసాగుతున్నారు.వసంతకు తమ్ముడు రాజు, చెల్లెలు విజయ ఉన్నారు.

మున్సిపల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ షాహిద్ ఉల్ అహద్



.పేరు : మహ్మద్ షాహిద్ ఉల్ అహద్

తల్లిదండ్రులు: ఎంఎ ఇక్బాల్, చాంద్ సుల్తానా, భార్య నెహల్, కుమారుడు, కూతురు ఉన్నారు.

చదువు: ఎంటెక్ సివిల్ ఇంజనీరు పూర్తి చేశాడు.

పుట్టిన తేదీ: 01011992,

కోరుర్లాజకీయ నేపథ్యం: ప్రస్తుతం 30వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. ప్రస్తుతం కలప వ్యాపారం నిర్వహిస్తున్నాడు.

### భార్యను తనతో పంపించాలంటూ భర్త ధర్నా



**కోరుట్ల, ప్రభాతవార్త :**

5 సంవత్సరాల నుంచి దూరంగా ఉన్న తన భార్యను కాపురానికి పంపించాలని కోరుతూ కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన గంధం శ్రీకాంత్ స్థానిక వేములవాడ రోడ్డులో పెట్రోల్ డబ్బాతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మ జోగినిపల్లి గ్రామానికి చెందిన కర్రె రాజేశ్వర్తో గత ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందన్నారు. తన భార్య అయిదు నెలల గర్భవతిగా ఉన్నప్పుడు తన పుట్టింటికి వెళ్లిందని తనకు కుమారుడు పుట్టి నాలుగు సంవత్సరాలయిన కాపురానికి రావడం లేదన్నారు. కాపురానికి రావాలని కోరితే కుటుంబ సభ్యులతో దాడి చేస్తున్నారని వారితో తనకు ప్రాణహాని ఉందన్నారు. తన భార్యను కాపురానికి పంపించాలని పోలీసు అధికారులకు విన్నవించుకున్న న్యాయం జరగడం లేదని,తనకు న్యాయం జరగకుంటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడుతానని నిరసన వ్యక్తం చేశారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోత్బలంతోనే తన భార్య కాపురానికి రావడం లేదని తన భార్యను తన కాపురానికి పంపించాలని కోరారు.

### నూతన చైర్మన్ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఆలేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

ఆలేరు మున్సిపల్ నూతన చైర్మన్గా బీజన బాలమణి భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆమెనుశాలువా కప్పి ఘనంగా సత్కరించారు. చైర్పర్సన్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తానని, పట్టణ అభివృద్ధికి అందరి సహకారం తీసుకుంటూ సమన్వయంతోముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేటి అనిల్, ముదిగొండ శ్రీకాంత్, తాళ్లపల్లి మహేష్, విజ య్, దూడలరాజశేఖర్,కామెడీషరీఫ్,బీజనసాయితేజ,వస్పరిసాగర్ పాల్గొన్నారు.

# రామగుండం నగర పాలక సంస్థలో కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**-49 మంది సభ్యుల హాజరు**

**-మహంకాళి స్వామి మేయర్ పాతపెల్లి ఎల్లయ్య**

**డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవం**



గోదావరిఖని ,ప్రభాతవార్త:

నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మొత్తం 60 మంది సభ్యుల్లో 49 మంది హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించి సభ్యులతో ప్రమాణం చేయించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10వ వార్డు సభ్యుడు అడ్డాల గట్టయ్య, 40వ డివిజన్ కార్పొరేటర్ కజంపురం జయప్రద తప్ప మిగతా 11 మంది సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. తెలుగు అక్షరమాల క్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ అడ్డాల గట్టయ్య మొదట ప్రమాణం చేయగా, 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప చివరిగా ప్రమాణం చేశారు. ఏకగ్రీవ ఎన్నికలతో మేయర్, డిప్యూటీ మేయర్ ఎంపిక ప్రమాణ స్వీకారం అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున 46వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి పేరును 9వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగంధర్ ప్రతిపాదించగా, 38వ డివిజన్ కార్పొరేటర్ నెలికంటి రాము బలపరిచారు. మరో ప్రతిపాదన రాకపోవడంతో మహంకాళి స్వామి మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. డిప్యూటీ మేయర్ పదవికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 57వ డివిజన్ కార్పొరేటర్ పాతపెల్లి ఎల్లయ్య పేరును 30వ డివిజన్ కార్పొరేటర్ ఇసంపల్లి అంజయ్య ప్రతిపాదించగా, 31వ డివిజన్ కార్పొరేటర్ షాహెదా బలపరిచారు. మరో ప్రతిపాదన లేకపోవడంతో పాతపెల్లి ఎల్లయ్యను డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే, నగర పాలక సంస్థ ఎక్స్ అఫిషియో సభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ, ఎన్నికల పరిశీలకురాలు పద్మజా రాణి తదితరులు పాల్గొన్నారు.







## ప్రజా సంక్షేమమే పరమావధి

**-ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**

ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కొత్త పాలకవర్గం లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ విధేయత, సీనియారిటీ, అనుభవం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. పాలనా సౌలభ్యం కోసం జోన్లుగా విభజించినప్పటికీ ఎయిట్ ఇంక్ లైన్ కాలనీ, గోదావరిఖని, ఎన్టీపీసీ, రామగుండం ప్రాంతాలు వేర్వేరు కాదని, మొత్తం పరిధి ఒకటేనని చెప్పారు. ప్రజలకు సేవలను మరింత చేరువ చేయడానికి డివిజన్ల సంఖ్యను 50 నుంచి 60కు పెంచినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండాన్ని స్మార్ట్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. వైద్య, విద్య, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో నగరాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.

## మెట్రోలకు ధీటుగా అభివృద్ధి

**-మేయర్ మహంకాళి స్వామి**

మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్నానని, మూడు సార్లు కార్పొరేటర్‌గా గెలిచి పార్టీకి విధేయుడిగా ఉన్నానన్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. దేశ విదేశాల నగరాలతో పోటీ పడేలా రామగుండాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. మురికివాడల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. రక్షిత మంచినీటి సరఫరా, రహదారులు, మురుగు నీటి కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ వ్యవస్థను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

## నమ్మకాన్ని నిలబెడతా

**-డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య**

డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో సేవలందిస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. మేయర్ మహంకాళి స్వామి ఆధ్వర్యంలో రామగుండాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కొత్త పాలకవర్గం ఐకమత్యంతో పనిచేసి నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# విధేయతకు పట్టం కట్టిన అధిష్టానం

**పార్టీని నమ్ముకున్న ఓడ్నాలకు ప్రత్యేక గుర్తింపు**

మంథని ప్రభాతవార్త:



పార్టీకి విధేయతగా ఉంటే పార్టీ ఎంతైనా చేస్తుందని చెప్పటానికి ఓడ్నాల శ్రీనివాస్ నిదర్శనంగా చెప్ప వచ్చు. ఓడ్నాల శ్రీనివాస్ ఎన్ఎస్యుఐ నాయకునిగా పనిచేసే తర్వాత యువజన కాంగ్రెస్ నాయ కునిగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. దివంగత మాజీ స్పీకర్ శ్రీపాదరావు తో పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన శ్రీనివాస్ 2004 నుండి 2009 వరకు మంథని మేజర్ పంచాయితీ వార్డు సభ్యులుగా ఉప సర్పంచ్ గా పని చేశారు. అనంతరం 2009 నుండి 2013 వరకు మంథని మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పని చేశారు. సర్పంచ్ గా పనిచేసిన సమయం లోనే ప్రస్తుతం మంత్రి శ్రీధర్ బాబు ఆనాడు కూడా ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉండటం విశేషం. అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం మంథనిలో శ్రీధర్ బాబు పరాజయం కావడంతో అనేక మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడి వారి రాజకీయ ప్రయోజనాల కోసం టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీలో ఒంటరిగా నిలిచిన మాజీ మంత్రి శ్రీధర్ బాబు కు మంథని పట్టణంలో ఓడ్నాల శ్రీనివాస్ వెన్నంటి ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమా లను తన భుజస్కందాల పైన వేసుకొని ఒంటరిగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సైతం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పరంగా పోరాటం చేశారు. 2014నుండి 2024 వరకు ఆనాటి అధికార పార్టీ బీఆర్ఎస్ నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంథని పట్టణంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఓడ్నాల శ్రీనివాస్ ఇంటిని సైతం కూల్చే విధంగా ఆనాటి ప్రజా ప్రతినిధులు వ్యవహరించి నను ధైర్యం కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీని వదలకుండా ఉన్న ఓడ్నాల శ్రీనివాస్ కు నేడు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అండగా నిలిచింది. మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ టికెట్ కేటాయించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలను కైవసం చేసుకున్న వెంటనే మున్సిపల్ చైర్మన్ గా మరో వ్యక్తి పేరు ప్రతిపాదన లేకుండానే పార్టీ అధిష్టానం ఓడ్నాల శ్రీనివాస్ పేరును పరిగణం లోకి తీసుకుంది. పార్టీకి విధేయత గా ఉంటే పార్టీ ఎంత మద్దతు ఇస్తుందో ఓడ్నాల శ్రీనివాస్ విషయంలో స్పష్టమైనది. మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న ఓడ్నాల శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ కావడంతో మందని పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. పార్టీలకు విధేయుత గా పనిచేసిన వారికి ఎప్పటికైనా పార్టీ గుర్తింపు ఇస్తుంది అనటానికి మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అందరికీ నిదర్శనంగా నిలుస్తారు.

# హస్తానిదే పై చేయి

**జిల్లాలో 5 మున్సిపాలిటీలు 4 మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం**

**ఒక రాయికల్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ కైవసం**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సాఫీగా సాగింది. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య రెండు కాంగ్రెస్ వర్గాలు ఉండడంతో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఎలా సాగుతుందోనని ఉత్కంఠ భరితంగా అందరూ వేచి చేస్తుండగా, ఆదివారం హైదరాబాదులో అధిష్టానం రెండు వర్గాలతో చర్చించి అధిష్టానం సూచించిన చైర్మన్ వైస్ చైర్మన్ లకే రెండు వర్గాలు ఓటు వేయాలని ఆదేశించడంతో రెండు వర్గాలు కలిసి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు చేతులెత్తడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అంతకుముందుజగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో భాగంగా డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోలుగూరి దామోదర్ రావు, 16 వ వార్డు కౌన్సిలర్ దూమాల రాజ్ కుమార్ తో కలిసి అధిష్ఠానం ఇచ్చిన బి ఫోరం, 23 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు కు విప్ జారీ చేసిన వాటిని మున్సిపల్ ప్రత్యేక అధికారికి ఇచ్చి వెళ్లారు. అనంతరం ప్రత్యేక బస్సులో ఎక్స్ అఫిషియో సభ్యుడు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ కార్యాలయం కి ప్రత్యేక బస్సులో వచ్చి సమావేశానికి హాజరయ్యారు .అనంతరం మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి మదనమోహన్ హాజరైన 50 మంది కౌన్సిలర్ల తో ప్రమాణ స్వీకారం చేయించారు. అందులో లో ఒకరు ఇంగ్లీష్ లో, ముగ్గురు ఉర్దూలో, మరో ముగ్గురు చదువు రాకపోవడంతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్ పర్సన్ ఎన్నిక కోసం కాంగ్రెస్ నుండి 43 వ వార్డ్ కౌన్సిలర్ సమీండ్ల వాణి ని 18 వ వార్డు కౌన్సిలర్ కూతురు శేఖర్ ప్రతిపాదించగా 27 వ వార్డు కౌన్సిలర్ జంబర్తి గంగ లక్ష్మి బలపరిచారు..బీజేపీ నుండి 48 వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణను 45 వార్డు కౌన్సిలర్ గట్టెపెల్లి మానస ప్రతిపాదించగా 5 వ వార్డ్ కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ బలపరిచారు. అయితే వాణి కి మద్దతుగా 39 మంది ఓటు వేయగా చైర్ పర్సన్ గా సమీండ్ల వాణి ఎన్నికయ్యారు.. బీజేపీ బలపరిచిన అభ్యర్థి కి బీజేపీ కి చెందిన అరుణ తో పాటు 5 గురు మాత్రమే ఓటు వేశారు..ఎం ఐ ఎం కు చెందిన ఇద్దరు, బీజేపీ రెబల్స్ ముగ్గురు, ఇండిపెండెన్స్ 14 మంది కాంగ్రెస్ మొత్తం 39 మంది ఓటు వేశారు బిఆర్ఎస్ కు చెందిన నలుగురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకరు ఎవరికి ఓటు వేయలేదు. వైస్ చైర్మన్ పదవీ కోసం కాంగ్రెస్ పార్టీ నుండి 35 వ వార్డు కౌన్సిలర్ జీనత్ పర్వీన్ ను 20 వార్డు కౌన్సిలర్ కూతురు రాజేష్ ప్రతిపాదించగా 17 వ వార్డు కౌన్సిలర్ ఖాజా కమాలొద్దీన్ బలపరిచారు. పోటీలో ఎవరు లేకపోవడంతో వైస్ చైర్ పర్సన్ గా పర్వీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మున్సిపల్ ప్రత్యేక అధికారి మధురమోహన్ పేర్కొన్నారు. అలాగే రాయికల్ మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 3కాంగ్రెస్ అభ్యర్థులు 3 బి ఆర్ఎస్ అభ్యర్థులు 5 బిజెపి అభ్యర్థులు ఒకరు ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందగా కాంగ్రెస్ అభ్యర్థులకు 3, బి ఆర్ ఎస్ అభ్యర్థుల 3 ,తో పాటు ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి ఓటు వేయగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ గా కట్కం రవి (బి ఆర్ ఎస్) వైస్ చైర్మన్గా తురగ సౌజన్య (బి ఆర్ ఎస్ ) ఎన్నికయ్యారు. అలాగే కోరుట్ల మున్సిపల్ లో 33 వార్డులు ఉండగా 18 కాంగ్రెస్ 8 బిఆర్ఎస్, 6 బిజెపి గెలుచుకున్నాయి. కాంగ్రెస్ కు కోరం ఉండడంతోకోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా కాంగ్రెస్ తిరుమల వసంత గంగాధర్‌వైస్ చైర్ పర్సన్ మొహమ్మద్ శాహేద్ ఉర్ అహద్( కాంగ్రెస్) నన్ను ఎన్నుకున్నారు. అలాగేదర్మపురి మున్సిపల్ హాలో 15 వార్డులు ఉండగామొత్తం 15 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా, ఎక్స్ అఫీషియ నెంబర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్డలూరు లక్ష్మణ్ కుమార్ ఓటు వేయగా 16 మంది ఓటు వేయగా ఛైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ ( కాంగ్రెస్) వైస్ చైర్మన్ ఇందారం రామయ్య( కాంగ్రెస్) నువ్వు ఎన్నికయ్యారు. అలాగే మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డులు ఉండగా బిజెపి10 స్థానాలు కాంగ్రెస్ 6 స్థానాలు టిఆర్ఎస్6 స్థానాలు ఇండిపెండెంట్ లు 4 స్థానాలలో గెలుపొందారు. కాగా కాంగ్రెస్ 6 గురు, ఇండిపెండెంట్లు 4, బిజెపి నుండి ఒకరు ఓటు వేయడంతో 11 మందితో చైర్మన్ ఎన్నిక జరిగింది, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి (కాంగ్రెస్) వైస్ చైర్మన్గా ఓంకారి నవీన్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. కాగా జిల్లాలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలలో జగిత్యాల మెట్పల్లి రాయికల్ కొంత కొంత నెలకొనగా చివరికి సాఫీగానే సాగింది. జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గా సమీండ్ల వాణి శ్రీనివాస్‌ఎన్నిక కావడం పట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలో గాను నాలుగు మున్సిపాలిటీలు కాంగ్రెస్ హస్తగతం చేసుకోగా ఒక మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ కైవసం చేసుకుంది.



# వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం

అధిక సంఖ్యలో పాల్గొన్న స్వర్ణకార మహిళలు.







**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పట్టణంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్థానిక స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారనల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా..ఉదయం సుప్రభాతం,నిత్యార్చన, గణపతి పూజ, మండపారాధన, ఆంజనేయ స్వామి,బ్రహ్మంగారి మూల మంత్ర హోమం, సాయంత్రం స్వామి వారి ఎదురుకొలు,తదుపరి కల్యాణ మహోత్సవం నిర్వహించారు.అనంతరం నాగవెల్లి,కుంకుమార్చన నిర్వహించగా..అర్ధరాత్రి 12గంటలకు లింగోద్భవ కాలమున రుద్రాభిషేకం కార్యక్రమంలో స్వర్ణకార సంఘం సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం పూర్ణహుతి,ఆలయ సంప్రోక్షణ, గోవిందమాంబ సమేత వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఊరేగింపు ఘనంగా నిర్వహించగా..భక్తులకు స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్,కోరుట్ల బులియన్ అధ్యక్షులు బిజ్జారపు శ్రీనివాస్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమలో మెటుపల్లి స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగల మహేష్, కార్యదర్శి తోగిటి విద్యాసాగర్,ఉపాధ్యక్షులు శ్రీపాద సతీష్,కోశాధికారి మల్యాల రాజశేఖర్, సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్,మెటుపల్లి సిల్వర్ మర్చంట్ అసోసియేషన్,వెండి బనగారు వర్తక సంఘం అధ్యక్షులు తోగిటి రమేష్, బిజ్జారపు నవీన్,కార్యదర్శులు కోటగిరి తిరుమల్,తిప్పర్తి వెంకటేష్, ఉపాధ్యక్షులు బిజ్జారపు రఘు నాథ్,గాలిపెల్లి నాగరాజు,కోశాధికారి తునికి శ్రీనివాస్,నాయకులు ఇల్లేందుల కృష్ణమాచారి, నాంపల్లి మారుతి,నాంపల్లి విద్యాసాగర్,నాంపల్లి శ్రీనివాస్,వంగల మహేందర్,దోనోజు వెంకటేష్, ఇల్లేందుల రమేష్, రామానుజం,ఆకోజీ శ్రీధర్, పురోహితులు వంగల ప్రవీణ్ శర్మ,వంగల మారుతీ శర్మ,గొల్లపెల్లి ప్రసాద్ శాస్త్రి, కలికోట రామబ్రహ్మా చారి,వేమూనూరి సిద్దార్థ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## బిజెపి జిల్లా అధ్యక్షుడి ఇంటిపై బిజెపి కార్యకర్తల దాడి

కేసు నమోదు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక అనంతరం పట్టణానికి చెందిన జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఇంటిపై సోమవారం బిజెపి కార్యకర్తలు దాడికి దిగిన ఘటన సోమవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే..ఎస్.ఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం.. మున్సిపల్ చైర్మన్ ఎంపిక విషయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఆలస్యంగా విప్ జారీ చేయడం వలన బిజెపి తరఫున చైర్మన్ అయ్యే అవకాశం కోల్పోయినామని భావించిన మెట్టుపల్లి పట్టణానికి చెందిన బిజెపి కార్యకర్తలు బొడ్ల రమేష్, బొడ్ల గౌతం,స్నుకేటి విజయ్, రానదీర్,అతని అనుచరులు మరికొంతమంది కలిసి రాచకొండ యాదగిరి బాబుపై దాడికి యత్నించి,ఇంటిపై దాడికి పాల్పడి కుర్చీలను విరగ్గొట్టడం జరిగింది.వెంటనే సమాచారం అందుకున్న సిఐ అనిల్ కుమార్,ఎస్ఐ కిరణ్ కుమార్ పోలీస్ సిబ్బందితో అట్టి ప్రదేశానికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.యాదగిరి బాబు కుమారుడు రాచకొండ రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు పై నిందితులపై కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు, మున్సిపల్ ఎన్నికలు ముగిసిన సందర్భంగా ఇట్టి ఎన్నికలకు సంబంధించిన విషయాలపై గొడవలు పెట్టుకోవడం గాని, దాడులకు దిగిన వాటి మీద కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## పురపాలక పీఠం కొలువుతీరిన కొత్త నాయకత్వం

చైర్మన్‌గా చంద్రకళ,

వైస్ చైర్మన్‌గా ఆసియా షాహిన్.

**ములుగు ప్రభాతవార్త,** ములుగు పురపాలక సంఘానికి కొత్త నాయకత్వం ఏర్పడింది. 6వ వార్డు కౌన్సిలర్ చింతనిప్పుల చంద్రకళను చైర్మన్‌గా, 14వ వార్డు కౌన్సిలర్ ఆసియా షాహిన్‌ను వైస్ చైర్మన్‌గా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికను అధీకృత అధికారి, ములుగు పురపాలక సంఘం, రాజస్వ మండల అధికారి ఎన్. వెంకటేష్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో 20 మంది కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఎక్స్ అఫిషియో సభ్యురాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్‌లు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కాళేశ్వరంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..!

**మహదేవపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** మహా శివరాత్రి-2026 పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఘనంగా జరిగిన జాతర అనంతరం సోమవారం గ్రామ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. జాతర సందర్భంగా భక్తుల రద్దీ వల్ల రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, గ్రామాన్ని తిరిగి పరిశుభ్రంగా మార్చేందుకు పంచాయతీ యంత్రాంగం నడుం బిగించింది.మండల పంచాయతీ అధికారులు, గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ పారిశుద్ధ్య పనులు నిర్వహించబడ్డాయి. జాతర ముగిసిన వెంటనే రోడ్లన్నింటినీ ఊడ్చి, చెత్తను ట్రాక్టర్ల ద్వారా తరలించారు. అనంతరం అంటువ్యాధులు ప్రబలకుండా రోడ్లకు ఇరువైపులా మరియు మురుగు కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. "జాతర ముగిసిన వెంటనే గ్రామంలో అపరిశుభ్రత వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి వీధిని శుభ్రం చేయడంతో పాటు, పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం అందుబాటులో ఉండి పనులను పూర్తి చేశారు" అని తెలిపారు. పంచాయతీ అధికారులు మాట్లాడుతూ..ప్రజారోగ్యం దృష్ట్యా ఇలాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్తులు మరియు భక్తులు పంచాయతీ పాలకవర్గం మరియు అధికారుల సత్వర స్పందన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి కౌన్సిలర్ ఆమె భర్త పార్టీ నుండి సస్పెండ్

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీకి చేతులెత్తి మద్దతు తెలిపిన 18 వ వార్డు బిజెపి కౌన్సిలర్ చెట్లపల్లి మీనా, ఆమె భర్త బిజెపి కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ లను పార్టీ నుండి ఆరు సంవత్సరాల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కన్వీనర్ రవీందర్ విశ్వనాథ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు కూడా బిజెపి కౌన్సిలర్ చెట్లపల్లి మీనా, ఆమె భర్త సుఖేందర్ గౌడ్ లను సస్పెండ్ చేసినట్లు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## కాంగ్రేస్, బిజెపిలు అభివృద్ధి ఊసెత్తరు

నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు శుభాకాంక్షలు.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



**వెంట్వల్లి,త్రభాతవార్త:** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ,బిజెపి నాయకులు అభివృద్ధి గూర్చి ఊసెత్తరని,కులం మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తారని,మున్సిపల్‌లో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో శుభా కాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో మెట్‌పల్లి ప్రజలు మోసపోయారని,కేవలం ఆరుగురు సభ్యులు మాత్రమే ఉన్న కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి చేపట్టడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని,భారతీయ జనతా పార్టీ,కాంగ్రెస్ పార్టీలు కలిసి అలయన్స్ ఏర్పాటు చేసి,చైర్మన్ పదవి కోసం ఒక్కటవడం ఊహించని పరిణామమని విమర్శించారు.ప్రతిరోజూ మైనార్టీ సోదరులను విమర్శించే బీజేపీ నాయకులు,అవసరం వచ్చినప్పుడు మద్దతుఇస్తే వైస్ చైర్మన్ పదవి ఇస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.బీజేపీ నాయకులు బండి సంజయ్ కుమార్, ధర్మపురి అరవింద్ మైనార్టీలకు టికెట్లు ఇవ్వడం కూడా అవసర రాజకీయాల కోసమేనని,ప్రజలు ఈ విషయాలను గమనించి ఆలోచించాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ అని,ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.

## నూతన మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా సోమవారం నియామకమైన మైలారపు లింబాద్రిని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. నూతనంగా చైర్మన్ గా ఎన్నికైన లింబాద్రి మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నట్లు గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరు నవీన్, తోగేటి నాగరాజు, సంజీవ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు

## కౌన్సిలర్‌లను సన్మానించిన టిబీజీకేఎస్ నాయకులు

**భూపాలపల్లి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త** ఇటివల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లిలో బిఆర్ఎస్ పార్టీ నుండి రత్నం సుమాంజలి, బోగం నరేందర్‌లు విజయం సాధించగా సోమవారం ప్రమాణ స్వీకారం అనంతరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. బ్రాంచీ వైస్ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్‌గా ఎన్నికైన ఇద్దరు కౌన్సిలర్‌లకు శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య భవనానికి భూమి పూజ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండలం ముస్తఫ నగర్ గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బండ సుకన్య, ఉపసర్పంచ్ శివంది దేవేందర్ ల చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో మహిళా సమైక్య భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆరు నెలల లోపు భవనాన్ని పూర్తిచేసి మహిళలకు అప్పగించనున్నట్లు పేర్కొన్నారు. మహిళ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ



సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సరస్వతి రమేష్, భారతి, కృష్ణ కాంత్, సాగర్, లావణ్య, దివ్య, మహిళ సమైక్య మండల అధ్యక్షురాలు భాగ్య, సిసి బాబు, వివో అధ్యక్షులు శివంది సుజాత, సిఏ భారతి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య లతోపాటు పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



సిరిసిల్ల పట్టణంలోని పాత శివాలయంలో శివరాత్రిని పురస్కరించుకొని సోమవారం శివాలయంలో ఘనంగా శివపార్వతుల కల్యాణాన్ని హనుమంతు పంతులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ పంతులు తదితరులు పాల్గొన్నారు

## సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి కృషి

**సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



సిరిసిల్ల పట్టణం అభివృద్ధికి మున్సిపల్ కౌన్సిల్ కృషి చేస్తుందని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ తెలిపారు. సోమవారం నూతనంగా చైర్పర్సన్ ఎన్నికైన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిందం కళ మాట్లాడుతూ పట్టణంలోని 39 వార్డులకు అభివృద్ధికి నూతన కౌన్సిలర్లు సహకారంతో అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గా దార్ల సందీప్, విప్ బూర మల్లికార్జున్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ నూతన విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయంగా శివపార్వతుల కల్యాణం

**..పెద్ద ఎత్తున హాజరైన భక్తులు.**

**.భక్తులను వీనుల విందు చేసిన ఆర్యన్ మ్యూజిక్ షో....**

**కట్టంగూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:'**
మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీఉమానాగలింగేశ్వరస్వామి ఆలయం ప్రజల, శివభక్తుల, శివనామ స్మరణంతో ఆలయం మారుమ్రోగింది. ఆదివారం మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ ఉమా నాగలింగేశ్వరస్వామి ఆలయలో మహాశివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్స వంలో భాగంగా గత రెండు రోజుల నుంచి సన్నాయి. మేళం చప్పుల్లతో ప్రజలు, భక్తులు, కోలాట బృందాలతో, భక్త భజన మండలి, ఆలయ కమిటీ సభ్యులతో విగ్రహాలను మోస్తూ స్వామివారి జోడు సేవ. ఎదుర్కోలు కార్యక్రమాన్ని భక్తులు, నిర్వహుకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఐదు గంటల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు మధ్యాహ్నం వరకు గర్భగుడిలో స్వామివారికి అభిషేకం. పూజల్లో పాల్గొని విఘ్నేశ్వరుడు. నాగదేవతల దర్శనంతోపాటు శివలింగానికి పంచామృతాలతో అభిషేకించి, విభూది పూసి, పూలు, పండ్లు సమర్పించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అవరణలోని నవగ్రహాల విగ్రహాలను దర్శించు కున్నారు. రాత్రి కళ్యాణ మండపంలో పురోహితులు వేదమంత్రాలు మధ్య శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో మాజీ ఎంపీపీలు జెల్లా ముత్తిలింగయ్య, రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ సర్పంచి జెల్లా అంజమ్మ లింగయ్య, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, వార్డు సభ్యులు ఏనుగు సైదులు గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, అయితగోని సైదమ్మ, ఏకుల సుజాత సైదులు, ముశం లావణ్య ఉమేష్, మైనం ఉమా అంబేద్కర్, బొమ్మగాని మహేష్ గౌడ్, యర్కల శశిధర్ గౌడ్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ పూజారులు రుద్రపట్ల యుగంధర్ శర్మ, రామడుగు శ్రీనివాస్ శర్మ, పెండ్యాల శివప్రసాద్ శర్మ, ఆలయ ధర్మకర్తలు రేణికుంట్ల ఉపేందర్ శ్రీదేవి దంపతులు,కుటింబికులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ యర్కల శ్రీనివాస్ గౌడ్, చెరుకు నాగరాజు, మేకల రమేష్, యర్కల మురళి, యర్కల గణేష్, స్థానికులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి పద్మావతి, నల్ల పాండరి, చెనగోని శ్రీనివాసులు, సుంకరబోయిన గంగాధర్, రాపోలు వెంకటేశ్వర్లు, రాపోలు విజయ్, చింతల కోటిరెడ్డి, మేడి విజయ్, పెద్ది సతీష్ గౌడ్, పగిళ్ళ యాదయ్య,పిల్లలమర్రి ఉపేందర్ స్వామి ఆలపించిన పాటలు ఆధ్యాంతం భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.

# పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే సామెల్

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 16ప్రభాతవార్త**
మోత్కూర్ మున్సిపాలిటీ నీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడమే కాక తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తన అనుచరులైన గడ్డం స్వప్న ను మున్సిపల్ చైర్మన్ చేయడంతో తన పంతం నెగ్గించుకున్నట్లు అయింది. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధానఅనుచరుడైనా పైళ్ల సోమిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నను చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన అనుచరుడైన బీసు శ్రీకాంత్ కు 9వ వార్డు కౌన్సిల్ టికెట్ ఇప్పించడం లో కీలకపాత్ర వహించారు. టికెట్ల పంపకాలలో ఎవరి పంతాలు వారు ప్రయత్నించినప్పటికీ పదవుల పంపకంలో కలిసిపోయినట్టయింది. బీఫారాలు ఇవ్వకంటే ముందు పార్టీ జాప్యంతో చివరి రోజు వరకు బిఫారలు ఇవ్వకుండా తీవ్రంగా పోటీపడ్డారు. దీనితో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభాగాలు తీవ్ర స్థాయికి చేరుతాయి అనుకున్న సమయంలో ఎమ్మెల్యే మందుల సామెల్ , ఎంపీ చామల కిరాణకుమారెడ్డి వర్గం, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గం, మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి చైర్మన్ అభ్యర్థిని చేయడంలో ఎమ్మెల్యే, వైస్ చైర్మన్ చేయడంలో పైల సోమిరెడ్డి, తన అనుచరులకు టికెట్ ఇప్పించుకోవడంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించుకోవడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే స్థానిక జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా సమన్వయంగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామిహుండీ ఆదాయం 14 లక్షలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 16**
శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు తేది 15.02.2026, ఆదివారం రోజున మహశివరాత్రి సంధర్బంగా శ్రీ స్వామివారికి సాముహిక రుద్రాభిషేకములు మరియు లింగోద్భవ సమయంలో ప్రత్యేక అభిషేకములు నిర్వహించడం జరిగింది. మహా శివరాత్రి సందర్భంగా తేది: 15.02.2026 రోజున ప్రసాద విక్రయముల ద్వారా రూ॥ 6,15,160/, ప్రత్యేక దర్శణము ద్వారా రూ++ 2,77,200/, మూడుగుండ్ల టికెట్ల విక్రయముల ద్వారా రూ॥ 3,16,510/ మరియు ఇతర ఆర్జిత సేవల ద్వారా రూ॥ 1,29,902/లు అన్ని విభాగాల నుండి మొత్తం రూ॥ 13,38,772/ ఆదాయము వచ్చియున్నదని ఇట్టి ఆదాయమును గత సంవత్సరము మహాశివరాత్రి రోజున ఆదాయము రూ॥ 9,40,904 తో పోల్చిచూడగా ప్రస్తుత సంవత్సరము ఆదాయము రూ॥ 3,97,868/ అధికంగా ఉన్నదని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ సల్వాది మోహన్ బాబు గారు ఒక ప్రకటణలో తెలిపియున్నారు.

# ప్రశ్నించకపోతే బీసీలకు అన్యాయం జరగడం ఖాయం

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**
ప్రశ్నించకపోతే సమాజంలో 60 శాతం ఉన్న బీసీ సమాజానికి అన్యాయం జరగడం ఖాయమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంఛార్జీ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సోమవారం టిఆర్పీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ప్రజాతీర్పును గౌరవిస్తామని మేమెంతో మాకంత వాటా కోసం టి ఆర్పీ పోరాడుతుందని తెలిపారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీ లు కుమ్మక్కై ఓటర్లను ప్రలోభాలకు గురిచేశాయని ఆరోపించారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీలకు కల్పించకపోవడం అన్యాయం అన్నారు. పార్టీ ఆవిర్భవించిన మూడు నెలల కాలంలోనే ప్రజాదరణ పెరిగిందని,రానున్న ఎన్నికల్లో టిఆర్పీ కి ప్రజల మద్దతు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ ఫలితాలలో వికాస్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

**సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త:**
పట్టణంలోని వికాస్ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు డిగ్రీ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఈనెల 16న ప్రకటించిన 1, 3 ,5 వ సెమిస్టర్ ఫలితాలలో యూనివర్సిటీ , రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే అత్యధికంగా విద్యార్థులు 9 జిపిఏ లు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ గుగ్గిళ్ళ జగన్ గౌడ్ అధ్యాపక బృందం శాలువ తో సత్కరించి అభినం దించారు.



# షాపులో లేని యూరియా యాపులో ఎలా దొరుకుతుంది

**రామన్నపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**
రైతులకు యూరియా మొబైల్ యాప్ లో కాకుండా ఎరువుల షాపులో అందుబాటులో ఉంచి యూరియా కొరత నివారించి రైతుల సమస్య పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరెళ్ళ నరసింహ చారి అధ్యక్షతన సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలంలో యూరియా కొరత ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ అనాలోచిత విధానాలతో యూరియాను యాప్ లో అందుబాటులో ఉంచడంతో అనేక మంది గ్రామీణ రైతులకు సాంకేతికత మీద అవగాహన లేకపోవడంతో యూరియా అందడం లేదని అన్నారు. రైతులు ఎరువుల షాపుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, షాపు డీలర్లు వచ్చిన యూరియాను వెంటనే తమకు తెలిసిన వారికి మాత్రమే అందించడంతో సాధారణ రైతులకు అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన యాపు మూలంగా కౌలు రైతులు, ప్రభుత్వ భూమిలో సాగు చేసుకునే పేద రైతులకు యూరియా అందె అవకాశం లేదని , ఇప్పటికే పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడికి పంటలు ఎల్లక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరోవైపు యూరియా కొరతతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.రామన్నపేట మండలంలో యూరియా కొరత నివారణ కోసం వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, గన్నెబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, వేముల సైదులు,తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నాగేష్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్ తాళ్లపల్లి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## గోదావరి పుష్కరాల ఏర్పాట్ల ప్రణాళికపై ప్రాథమికంగా సమీక్షించిన జిల్లా కలెక్టర్

గిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాలకలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో 2027 జులైలో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్, దేవదాయ శాఖ, విద్యుత్ శాఖ, మరియు సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా అధికారులను పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ఎలాంటి ముందస్తు చర్యలు మరియు ప్రణాళికల తయారు చేసిన అంశాల గుర్తు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి ముఖ్యంగా ధర్మపురి మరియు కోటిలింగాల ఆలయాలకు ప్రాధాన్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఇదివరకు సమర్పించిన నివేదికలను మండలం స్థాయిలో మరొకసారి సమీక్షించి వారం రోజుల్లో పూర్తి స్థాయిలో సమగ్ర నివేదికలను అందించాలని అధికారులను ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక



ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 2027లో జులై నెలలో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన అన్ని రకాల మౌలిక వసతులు, ఆలయాల అభివృద్ధి మరియు చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను మరియు నూతనంగా అవసరం ఉన్న చోట్ల పుష్కర ఘట్లు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఒకే రోజు రెండు లక్షలకు పైన భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలోని గోదావరి పుష్కరాలకు సంబంధించిన సమగ్ర ప్రణాళిక అందించాలనికోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ , ఆర్డీవో, డిఎస్పీ ( ఎస్పి ) , జిల్లా సంబంధిత శాఖల ఎస్ ఈ, ఈఈ, డిఈ లు, కలెక్టరేట్ ఏఓ, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్, ధర్మపురి ఆలయ ఈ వో మరియు తదితరులు పాల్గొన్నారు.

# భక్త జన ప్రియా పాహిమాం

## -దుబ్బరాజన్న భక్త జన సంద్రం
## -హృది హృదిలో పంచాక్షరీ జపం

సారంగాపూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్లకోనాపూర్ గ్రామంలో ముక్కంటి దర్శనానికి భక్తులు కదిలిరాగా దుబ్బరాజన్న క్షేత్రం పులకరించింది. దుబ్బరాజన్న క్షేత్రం నమ నామ స్మరణతో మారు మ్రోగింది. దుబ్బరాజన్న క్షేత్రం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహాశివరాత్రి జాగరణ చేసిన భక్తుల మదిలో ఓం నమఃశివాయ అంటూ సోమవారం ఉదయం స్వామి వారిని దర్శించుకొని కోడె మొక్కులు గజస్తులం, బంగారం మొక్కులు, గండదీపం, కోనేరు స్నానాలు, తదితర పూజలతో దుబ్బరాజన్న క్షేత్రం భక్తుల సందడిగా మారిపోయింది.



రాజన్నకు అన్న పూజ....:

దుబ్బరాజన్న ఆలయంలో స్వామివారికి అన్నపూజ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం నిర్వహించారు. స్వామి వారిని అందంగా పూలమాలలతో నైవేద్యం, అన్నంతో అలంకరించారు. భక్తులు అన్నపూజలో ఉన్న రాజన్నని దర్శించుకొని ముగ్ధులైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి అనూష, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, తహశీల్దార్ వాహిదోద్దీన్, ఎంపీడీఓ సలీం, సర్పంచులు కొలపాక రాధ, ఆకుల రమేష్, ఆలయ అర్చకులు చంద్రశేఖరశర్మ, గోవర్ధన శర్మ,సాగర్ శర్మ, రినోవేషన్ కమిటీ సభ్యులు కొండ్రా రాంచంద్రా రెడ్డి, వాసం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# దుబ్బ రాజేశ్వర స్వామి అన్నదాన సేవా సమితి అద్వర్యంలో అన్నదానం

సారంగాపూర్ ప్రభాత వార్త :



దుబ్బ రాజేశ్వర స్వామి అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన

కార్యక్రమం దుబ్బరాజన్న బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం అన్నదానం నిర్వహించారు సరోజినీ దేవి 25 సంవత్సరాల క్రితం స్థాపించబడిన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి అన్నదాన సేవా సమితి, దాని వ్యవస్థాపకులు స్వర్గీయ కొత్తపల్లి రాజమల్లయ్య పేరు మీద, అన్నదాన సేవ ద్వారా మానవాళికి సేవ చేయడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు సేవా సమితి దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయం దగ్గర పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ధార్మిక అన్నదానము లో భాగంగా సుమారు 3,000 నుండి 4,000 మంది భక్తులు ప్రజలకు భోజనం అందించారు.సమితి ఆఫీస్ బేరర్లు కమిటీ సభ్యుల మార్గదర్శకత్వం, పర్యవేక్షణలో అన్నదాన సేవ విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె. జయలేఖ, ప్రధాన కార్యదర్శి కృష్ణ చైతన్య, కోశాధికారి గడ్డమీది గంగాధర్ కమిటీ సభ్యులుగోపాల్ రావు సత్యనారాయణ ,బొందుకూరి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు

# శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జగిత్యాల పట్టణ బ్రాహ్మణ వాడ లో శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొలుసాని శ్రీనివాస్, నాయకులు గట్టు సతీష్ కొలుగురి దామోదర్ రావు,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## రాయికల్ మున్సిపల్‌పై ఎగిరిన బీఆర్ఎస్ జెండా

### చైర్మన్‌గా కట్కం రవీందర్, వైస్ చైర్ పర్సన్‌గా తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి ఎన్నిక

రాయికల్ ప్రభాతవార్త:





రాయికల్ మున్సిపల్ పాలనపై బీ ఆర్ ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యం సాధించింది. చైర్మన్ గా కట్కం రవీందర్, వైస్ చైర్ పర్సన్ గా తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియను అధికారికంగా నిర్వహించారు.ఎన్నికల అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద బీ ఆర్ ఎస్ శ్రేణులు భారీగా చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. పింక్ జెండాలు రెపరెపలాడుతుండగా, నాయకులు మరియు కార్యకర్తలు పరస్పరం అభినందనలు తెలియజేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాయికల్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ, పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, శుద్ధమైన తాగునీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం, రహదారుల మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వైస్ చైర్ పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ ఎన్నికల ఫలితంతో రాయికల్ మున్సిపల్‌లో బీ ఆర్ ఎస్ పార్టీకి మరింత బలం చేకూరినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పట్టణ ప్రజలు కూడా కొత్త పాలనపై ఆశావహంగా ఉన్నారు.

## జగిత్యాలలో సినీ హీరో అర్జున్ సందడి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల లో స్థానిక శ్రీనివాస థియేటర్ లో ప్రముఖ సినీ హీరో అర్జున్ మరియు అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ నటించి సీతా పయనం చిత్రం ప్రదర్శిస్తూ బడుతున్న సందర్భంగా మ్యాట్నీ షో టైంలో థియేటర్ ను సందర్శించి ప్రేక్షకులతో సినిమాను వీక్షించారు. నేను నా కుమార్తె నటించిన సీతా పయనం అందరూ చూసి ఆదరించాలని కోరారు. థియేటర్ లో హీరో అర్జున్ తో ఫోటోలు దిగేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు. థియేటర్ లో హీరో అర్జున్ తో కాసేపు సందడి నెలకొంది...ఈ కార్యక్రమంలో థియేటర్ మేనేజర్ జీవన్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గంగాధర్ అర్జున్ ను ఘనంగా సన్మానించారు.

## ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ 399వ జయంతి పోస్టర్ ను స్థానిక శివాజీ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20 శుక్రవారం రోజున సాయంత్రం 4:30 గంటలకు శ్రీ గుండు ఆంజనేయస్వామి దేవాలయం మంచినీళ్ల బావి నుండి కటికె వాడ టవర్ సర్కిల్ తహసీల్ చౌరస్తా వరకు శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు.హిందూ బంధువులు పార్టీలకతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపెల్లి రవీందర్ సిరికొండ శ్రీనివాస్ అన్మర్ సుధాకర్ కిషోర్ సింగ్ గోగికార్ మహేందర్ భారత్ కోయల్కర్ సుమన్ గణేష్ లింగేశ్వర్ గంగేశ్వర్ నరేష్ మల్లేశం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కొలువుదీరిన మున్సిపాలిటీల... కొత్త రథసారధులు వీరే..

## హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా.. సుహాసిని, జమ్మికుంట చైర్మన్‌గా.. ప్రశాంత్‌కుమార్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో సోమవారం మున్సిపల్ కార్పోరేషన్‌లకు, మున్సిపాలిటీలకు కొత్త రథసారధులు అధికార పీఠాలపై ఆసిన్నులయ్యారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కొత్త రథసారధుల ఎంపిక అనేక నాటకీయ పరిణామాల మధ్య మున్సిపల్ పీఠాలపై కొత్త రథసారధులు అధికార పగ్గాలు చేజెక్కించుకున్నారు. హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా రొంటాల సుహాసిని, వైస్ చైర్‌పర్సన్‌గా గూడురు అంజలిని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు అత్యధిక మెజార్టీతో ఎంపిక చేసుకోగా, జమ్మికుంట మున్సిపాలిటీలో అంచనాలకు మించి అనుహ్యా పరిణామాలలో చివరి క్షణం వరకు ఉత్కంఠ బరితంగా పరిస్థితులు కొనసాగిన ఎట్టకేలకు బిఆర్ఎస్ పార్టీ రాజకీయ ఎత్తుగడలలో భాగంగా స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందిన మొలుగూరి ప్రశాంత్‌కుమార్ అలియాస్ దిలీప్ నాటకీయ పరిణామాల మధ్య బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12మంది మున్సిపల్ కౌన్సిలర్లు ముగ్గురు స్వతంత్ర్య అభ్యర్థులు, ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళ కౌన్సిలర్ 16మంది కాగా, ఎక్స్‌అఫిషియో మెంబర్ హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి మద్దతు తెలుపగా మొలుగూరి ప్రశాంత్‌కుమార్ మున్సిపల్ చైర్మన్‌గా, బిఆర్ఎస్ పార్టీనుండి గెలుపొందిన ముంతాజ్ అలి ఎడి మహమ్మద్ అలియాస్ జావిద్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కగా, వీరి చేత ఎన్నికల అధికారి హుజురాబాద్ అర్డివో రమేష్‌బాబు, ఎమ్మార్వో వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు. హుజురాబాద్‌లో ఎన్నికల కార్యక్రమం డిఆర్డివో శ్రీధర్, మున్సిపల్ కమీషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, తహసిల్దార్ జక్కెన నరేందర్‌లు ఎంపికైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. 13వ తేది ఎన్నికల లెక్కింపు జరిగిన నాటి నుండి హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 16మంది కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు అధిక సంఖ్యలో ఎన్నిక కాగా, జమ్మికుంట మున్సిపాలిటీలో 12మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు 10మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికైన నాటి నుండి ఇరు పార్టీల మధ్య రాజకీయ ఎత్తుగడలతో నువ్వా... నేనా... ? అనే రీతిలో రాజకీయ క్యాంపులు నిర్వహించినప్పటికి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సభ్యులు ఆదివారం రాత్రి వరకు ఆ శిబిరంలో కొనసాగినప్పటికి చివరి క్షణంలో ముగ్గురు స్వతంత్ర్య అభ్యర్థులు కాంగ్రెస్ శిబిరం నుండి అదృశ్యమై చివరి క్షణంలో మార్గమద్యంలో ఇతర వాహనాలపై వచ్చి బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు మున్సిపాలిటీ వస్తున్న బస్సులలో వీరు ఎక్కడంతో ఒక్కసారిగా బిఆర్ఎస్ పార్టీకి జోష్ పెరిగిపోయింది. నాటకీయ పరిణామాల మద్య సరైనసమయంలోనే హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో 15మంది సభ్యులు జమ్మికుం మున్సిపాలిటకి చేరుగా ఆ తదుపరి కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు ఒక్కరే వచ్చి బిఆర్ఎస్ శిబిరంలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల సంఖ్య 16కు చేరుకుంది. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఎక్స్ ఆఫిషియో సభ్యుడు కావడంతో 17 మంది ఒకతాటిపైకి వచ్చారు. అనంతరం కొద్దిసేపటికి 9మంది కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీకి చేరుకోగా, వీరందరితో మధ్యహ్యాం12.0గంటల తర్వాత ఎన్నికల అధికారి , హుజురాబాద్ ఆర్డివో రమేష్‌బాబు, తహసిల్దార్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్‌లు మహ్మద్ అయాజ్‌లు వారిఅందరిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కొద్ది సేపటికి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) సింహాం గుర్తుపై గెలుపొందిన బత్తుల లక్ష్మయ్య ఆలస్యంగా మున్సిపాలిటీకి వచ్చి వెనుదిరిగి వెళ్లిపోయారు. మున్సిపాలిటీ ఆవరణలో స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందిన మొలుగూరి ప్రశాంత్‌కుమార్ (దిలీప్)ను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన తొమ్మిది మంది అభ్యర్థులు ఎకగ్రీవంగా చైర్మన్‌గా మద్దతు తెలుపడంతో ప్రశాంత్‌కుమార్ ఎన్నిక కాగా, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముంతాజ్ అలి మహమ్మద్ (జావిద్)ను మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అనంతరం వారిద్దరిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. దీనితో మున్సిపల్ పీఠంపై ఎన్నికల ప్రక్రియ సుకాంతమైంది. ఈ ఎంపిక కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు ఎన్నికైనప్పటికి ఈ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు.









### కేసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం.. చైర్మన్ మొలుగూరి ప్రశాంత్‌కుమార్

జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎన్నికై పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం జమ్మికుంట మున్సిపాలిటీ వద్ద హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి కొత్త చైర్మన్ మొలుగూరి ప్రశాంత్‌కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలి మహ్మద్ (జావిద్)లు విలేకరులతో మాట్లాడుతూ ఆసక్తికరమైన అంశాలను వెల్లడించారు. చైర్మన్ దిలీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గడిచిన 10సంవత్సరాలలో బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సారధ్యంలో అభివృద్ధి చెందిందని, జమ్మికుంట పట్టణంలో మనందరికి కనిపిస్తున్న అభివృద్ధి పనులు కేసిఆర్ ఆశీస్సులతోనే జరిగినవని, రేపు రాబోయే కాలంలో కేసిఆర్ ఆశీస్సులతోనే తెలంగాణ రాష్ట్రంతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, కొత్త చైర్మన్ ప్రశాంత్‌కుమార్ విలేకరుల సమావేశంలో తేల్చిచెప్పారు. తాను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగానే మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనని, రేపు బిఆర్ఎస్ అభ్యర్థిగానే కడదాక కొనసాగుతానని దిలీప్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో గతంలో జరిగిన అభివృద్ధి కంటే మరింత కొత్త పంతాలో అభివృద్ధిని పట్టణంలో ఆవిష్కరిస్తామని ప్రజల సహాకారంతో ముందుకు సాగుతామని దిలీప్ తేల్చిచెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన ముంతాజ్ అలి మహ్మద్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీలో మొట్టమొదటిసారిగా మైనార్టీలకు పెద్దపీట వేసారని, తాను అందరి సహాకారంతో జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు.

### హైటెన్షన్‌కు.. అడుగడుగున బ్రేకులు వేసిన పోలీస్ యంత్రాంగం..

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో పలు రాజకీయ పార్టీల మధ్యన చోటుచేసుకున్న పరిణామాలతో జమ్మికుంటలో హైటెన్షన్ రాజకీయ వాతవారణం నెలకొంది. ఈ పరిస్థితులను గమనించిన జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో సిఐలు రామకృష్ణగౌడ్, లక్ష్మినారయణ, నలుగురు సబ్ ఇన్స్‌పెక్టర్‌లు, వందమంది పోలీస్ సిబ్బందితో గట్టి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు అడుగడుగున చేపట్టడంతో ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు హైటెన్షన్ నాటకీయ పరిణామాలు కొనసాగియి. పోలీసులు శాస్త్రీయ కోణంలో ఐదెంచెల భద్రత వ్యవస్థలను ఏర్పాటు చేసి మున్సిపల్ వార్డు కౌన్సిలర్లను, అధికారులను, మీడియా సభ్యులను మాత్రమే సునిశితంగా అనువనువున పరిశీలన చేసి కిలోమీటర్ దూరం నుండి మున్సిపాలిటీ ఆవరణకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడుగడుగున చర్యలు చేపట్టారు. చీమ చిటుక్కుమన్న భద్రత సిబ్బంది రెప్పపాటు కాలంలోనే చేరుకునే విధంగా ఎసిపి మాధవి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. హుజురాబాద్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరగడానికి అడిషనల్ ఎసిపి వెంకటరమణ, హుజురాబాద్ సిఐ కర్ణాకర్, రూరల్ సిఐ పులి వెంకట్, ఎస్సైలు, పలువురు పోలీసులు పాల్గొన్నారు. ఒకటి రెండు చోట్ల బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వారికి ఘర్షణలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నప్పటికి వాటిన పోలీస్ సిబ్బంది ఎక్కడిక్కడ చేదించారు. నిర్ధిష్టమైన ప్రణాళికలతో మున్సిపాలిటీ ఎన్నికను చిన్నపాటి గొడవలేకుండా నిర్వహించిన పోలీస్ సిబ్బందికి దక్కుతుందని ఎన్నికల అధికారులు, పట్టణ ప్రజలు పోలీసుల పనితీరును అభినందిస్తున్నారు.




## మంచినీటి సరఫరాతో ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత-- ఎంపిడివో బాబు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

రానున్న వేసవి కాలం దృష్టా మంచినీటి సరఫరాతో ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఎంపిడివో బాబు తెలిపారు. సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆధ్వర్యంలో మండలములోని అన్ని గ్రామ పంచాయితీలలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో మంచినీటి ఎద్దడికి సంబంధించి సమీక్షా, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ... రానున్న వేసవికాలం దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మంచి నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టాలని





సూచించారు. మిషన్ భగీరథకు సంబంధించిన ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, గ్రామాలలోని పైప్ లైన్ లో లీకేజీలు వెంటనే మరమ్మతు చేయిస్తూ ప్రతి కుటుంబానికి మంచినీటి సరఫరా అందే విధంగా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ కు సంబంధించిన డిప్యూటి ఇంజనీర్లు బాలరాజు, అనిల్ మాట్లాడుతూ... గ్రామంలో మంచినీటి సరఫరా లో ఏమైనా ఇబ్బంచీదులు ఏర్పడినచో వెంటనే మిషన్ భగీరథ కు సంబంధించిన ఏఈలకు సమాచారం ఇచ్చి సత్వరమే అట్టి సమస్యను పరిష్కరించుకోవాలని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, తహశీల్దార్, మండల పంచాయతీ అధికారితో పాటు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులందరిని కూడా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో సన్మానించారు.

## కిట్స్ విద్యార్థిని మోనా కు బంగారు పతకం

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామానికి చెందిన కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఏఐఎంఎల్ బ్రాంచ్ విద్యార్థిని కైలాస మోనాను జేఎన్టీయూ ఉత్తమ అవుట్ గోయింగ్ విద్యార్థిగా బంగారు పతకం అందించిందని కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్‌లో జరిగిన ప్రతిష్టాత్మక స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, మోనా విద్యా ప్రతిభ, అంకితభావానికి గుర్తింపుగా బంగారు పతకాన్ని అందజేశారు. మోనాకు బంగారు పతకం రావడం పట్ల కిట్స్ కాలేజ్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు, కార్య దర్శి వి. సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు లు హర్షం వ్యక్తం చేశారు.




## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు..

### ఆ రెండు పార్టీలు వ్యవహరించిన తీరు దారుణం..

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీలో సోమవారం జరిగిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు బిజెపి గైర్హజర్ కావడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు అప్రజాస్వామికమని, వారి తీరుతెన్నులు నచ్చకనే బిజెపి పార్టీ నుండి ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు గైర్హాజర్ కావడం జరిగిందని, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు వ్యతిరేకంగా పొరాడే ఏకైక రాజకీయ పార్టీ బిజెపి పార్టీ అని, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించే ఆ పార్టీలకు ఏ విషయంలోను మద్దతు ఇచ్చే ప్రసక్తేలేదని అందుకే జమ్మికుంట మున్సిపల్ ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉన్నామని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణ మున్సిపాలిటీకి జరిగిన చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ఉత్కంఠ బరితంగా సాగినప్పటికి బిఆర్ఎస్ పార్టీకి 12, కాంగ్రెస్‌కు 10 స్థానాలు వచ్చినప్పటికి అందులో నుండి ఒక అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీకి వెళ్లడం, స్వతంత్రులు నాలుగు స్థానాలలో గెలుపొంది వారికి నచ్చిన వైపు వెళ్లడంతో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో ఇక్కడ బిజెపి స్వతంత్ర్య అభ్యర్థులు కీలకంగా మారారని బిజెపి నేత కృష్ణారెడ్డి అన్నారు. ఈ పరిస్థితుల్లో బిజెపి చైర్మన్ ఎన్నికకు దూరంగా ఉండడం జరిగిందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారం కోసం పాకులాడడం తప్ప ప్రజాసంక్షేమం అభివృద్ధి కోసం చేసిందేమిలేదన్నారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్దతేడా ఏమి లేదన్నారు. ఆ రెండు ప్రభుత్వాలు ప్రజల పట్ల వ్యవహరించిన తీరు దారణమన్నారు. ప్రజలను గోసపెట్టే ఆ పార్టీలకు మద్దతు ఇవ్వకుండా ఉండాలని బిజెపి పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు కృష్ణారెడ్డి వెల్లడించారు. రేపు భవిష్యత్తులో జమ్మికుంట పట్టణానికి ప్రజల సంక్షేమానికి జరిగే కార్యక్రమాలకు బిజెపి మద్దతు ఇస్తుందని అక్రమాలను, అవినీతిని అడుగడుగున ఎండకడుతుందని కృష్ణారెడ్డి తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, కనుమల్ల గణపతి, ఆకుల రాజేందర్, మాడ వెంకట్ రెడ్డి, బిజెపి కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, కొలకాని రాజకుమారి, గుర్రం కావ్య పర్శురాములు, తూర్పాటి చందన రాజు, పాల్గొన్నారు.



# రామగుండం మేయర్ ఎన్నికకు కట్టుదిట్టమైన భద్రబందోబస్తు

## పర్యవేక్షించిన డీసీపీ రామ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌లు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, అక్కడ భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని డీసీపీ ఈ సందర్భంగా వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, ఎన్నికల నిబంధనలను అతిక్రమించి అల్లర్లు సృష్టించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కేవలం కార్పొరేషన్ కార్యాలయమే కాకుండా, జిల్లాలోని



ఇతర మున్సిపాలిటీల్లో కూడా ప్రత్యేక బందోబస్తును కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, టూటౌన్ సీఐ ప్రసాద్‌తో పాటు పలువురు ఎసఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాది హత్యకు నిరసనగా ధర్నా విధులు బహిష్కరించిన న్యాయవాదులు

(సుల్తానాబాద్) కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యుడు అత్తాపూర్ కు చెందిన న్యాయవాది మొహమ్మద్ ఖదీర్ అడ్వకేట్ ను దుండగులు అతిదారుణంగా హత్య చేయడాన్ని సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించారు. హత్యకు నిరసనగా సోమవారం స్థానిక కోర్టు న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులను బహిష్కరించారు. అనంతరం కోర్టు ఎదుట న్యాయవాదులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయ వాదులు మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని, న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. చట్టం తీసుకువచ్చేలా రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణ మొదలు పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, భూమయ్య, శ్రీరాములు, జోగుల రమేష్, అంజయ్య, రాజేంద్ర ప్రసాద్, శివకృష్ణ, నర్సయ్య, సంతోష్, సత్యనారాయణ, ఆనంద్, నర్సయ్య, వెంకటేష్, స్నేహ, పృథ్వీ, శ్యాం సుందర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్రీదేవికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు ప్రవీణ్

ఓదెల, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ కార్యనిర్వారణ అధికారిగా నూతనంగా వచ్చి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శ్రీదేవిని పెద్దపెల్లి జిల్లా గోపాల మిత్రులు వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ తోపాటు ఇతర గోపాల మిత్రులు శ్రీపతి మహేష్ కొంద్రా ఓదెలు ఆధ్వర్యంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మామిడి మార్కెట్ సంఘం అధ్యక్షుడుగా మొహమ్మద్ మోయిన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల మామిడి మార్కెట్ సంఘం సమావేశం సోమవారం జగిత్యాల పట్టణం లో నిర్వహించారు ఈ సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా మొహమ్మద్ మోయిన్ ఉపాధ్యక్షుడు గా నజీర్ అహ్మద్ ఉపాధ్యక్షుడు గా సయ్యద్ సుఫీ జనరల్ సెక్రటరీ గాఎండీ మక్బూల్ కోశాధికారి గా సయ్యద్ అఖీల్ జాయింట్ సెక్రటరీ గా అబ్దుల్ రహీం సలహాదారు లుగాఅసద్ అలీ, మొహమ్మద్ రషద్ ,అహ్మద్‌బాసిత్, సయ్యద్ ఆరిఫ్ లను ఎన్నుకున్నారు..




# ఎమ్మెల్యే సంజయ్‌కు, డిసిసి అధ్యక్షులు అన్నయ్యకు ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా నియామకం అయిన సమీండ్ల వాణి శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని, జిల్లా పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య ని మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో కలిసి తన ఎన్నికకు సహకరించిన సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గ్రంథాలయభవనం కోసం రాష్ట్ర చైర్మన్‌కు వినతి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో గ్రంథాలయానికి శాశ్వత భవనం లేక సుమారు గత 30 సంవత్సరాలుగా ఓదెల లో అద్దె భవనం లో కొనసాగుతుందని గ్రంధాలయనికి శాశ్వత భవనం నిర్మించాలని సోమవారం హైదరా బాద్‌లో రాష్ట్ర గ్రంథలయ చైర్మన్ రియాజ్ కు మండలంలోని కొమిరె గ్రామానికి చెందిన మూల శ్రీధర్ రెడ్డి వినతి పత్రం అందజేసి మండలంలోని విద్యార్థులు, నిరుద్యోగులు చదువుకోవడానికి సరైన సౌక ర్యాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన స్పందించి తప్పకుండా శాశ్వత భవనం నిర్మించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు

## పెద్దపల్లి వార్త

# రాష్ట్రస్థాయి సీఎం కప్ జూడో, రెజ్లింగ్ పోటీల్లో జిల్లా జట్లు సత్తా చాటాలి

-జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్

(సుల్తానాబాద్ )కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:



హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియం లో జరగనున్న సీఎం కప్ 2వ ఎడిషన్ రాష్ట్రస్థాయి జూడో, రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పెద్దపెల్లి జిల్లా జట్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి జిల్లా ను నెంబర్ వన్ స్థానంలో నిలుపాలని పెద్దపెల్లి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్ అన్నారు. జిల్లా స్థాయి సీఎం జూడో, రెజ్లింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ తొలి ఎడిషన్ లో జూడో విభాగంలో జిల్లా క్రీడాకారులు రజత, కాంస్య పతకాలను సాధించారని ఈ సంవత్సరం బంగారు పతకంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. క్రీడలకు పుట్టినిల్లు అయిన సుల్తానాబాద్ క్రీడా హబ్ గా మారుతున్నదని అన్ని క్రీడల పోటీల నిర్వహణకు నిలయంగా మారిందన్నారు. ఆత్మస్థైర్యానికి పతీకగా నిలిచే జూడో, రెజ్లింగ్ క్రీడల్లో ఇప్పుడిప్పుడే జిల్లాలో ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోటీలకు ఆదిత్యమిచ్చిన శ్రీవాణి జూనియర్ కళాశాల యజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సురేందర్, రమేష్, కమలాకర్, రవీందర్ గౌడ్, మహేందర్, వంశీ, మధుకర్ ,ఫిజికల్ ప్రసాద్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

శాతవాహన యూనివర్సిటీ సోమవారం ప్రకటించిన మొదటి సెమిస్టర్ ఫలితాలలో స్థానిక గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఘనవిజయం సాధించారు. బీకాం, బీఎస్సీ విభాగాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఎస్జీపిఏ మార్కులతో తమ సత్తా చాటారు. ఫలితాల్లో పూదరి దుర్గ భవాని 9.16 (బిటిబిసి), ముత్యాల సౌమ్య 9.12 (బి జెడ్ సి), పుట్ట అక్షయ 9.04 (ఎమఎస్ టి డిఎస్), అప్పని లక్ష్మీ ప్రసన్న 9.0 (ఎమ్ ఎస్ టి డి ఎస్), పూదరి హాసిని 8.84 (బి జెడ్ సి), బాతుల సుసన్య 8.72 (బీటీ బీసీ), పుట్ట అశ్విత 8.72 (ఎం ఎస్ టి డి ఎస్), సిద్ధ సౌమ్య 8.68 (ఎం ఎస్ టి డి ఎస్), మెరుగు కావ్య శ్రీ 8.64 (బీకాం సీఏ), మరియు పొన్నం సాయి లక్ష్మి 8.64 (బీకాం సీఏ) ఎస్జీపిఏ సాధించి అగ్రస్థానంలో నిలిచారు. వీరితో పాటు కళాశాలకు చెందిన మరో 22 మంది విద్యార్థులు 8.0 కంటే ఎక్కువ ఎస్జీపిఏ సాధించడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి సాధించిన ఈ విజయం కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉన్నతమైన స్థానాల్లో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జె. రవీందర్, అధ్యాపక బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, మిఠాయిలు పంపిణీ చేశారు. నాణ్యమైన బోధన, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు.



# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ఆలయంలో అర్చకులచే శివపార్వతుల కళ్యాణ అభిషేక మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివరాత్రి వేడుకలు ఘనంగా అభిషేకాలతో వారి కోరికలు కోరుకుంటూ ఉపవాసా నిద్ర జాగారం చేయగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయంలో సాయంత్రం 7:30 కి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం పంచలోహ విగ్రహాలు వచ్చే మండపంలో అలంకరించగా అర్చకులు కూడా రామకృష్ణ పవన్ ఆచార్యుల పూజా విధానంలో



శివపార్వతుల కళ్యాణం వైభవంగా భక్తులకు చూపించగా మహోత్సవ విశిష్టత వివరణ వివరిస్తూ అందు శివరాత్రి అనగా శివుడు ఉద్భవించినటువంటి ధర్మం మహా పవిత్రమైన సమయం ఇట్టి వేళలో శివరాత్రుల సమయం సూర్యుడు ఉదయించినప్పటి నుండి మరుసటి రోజు ఉదయించే వరకు జాగరణ ఉపవాసం ఉంటూ శివపారుద్ర కళ్యాణం లో ఏర్పాట్లు గాని పాల్గొనడం గాని సేవా రూపంలో ధన రూపంలో భక్త ప్రియుడిగా చేసినటువంటి కార్యక్రమాలలో గొప్ప పుణ్యాలు పొంది జన్మజన్మల పాపాలు పునరుద్ధరణ గావింపబడతాయని వేద శాస్త్రాలు గోషిస్తున్నట్టు వివరించగా చైర్మన్ కమిటీ బృందం అర్చకులకి శాలువా పుష్పాలతో సన్మానించి భక్తులకు ప్రసాద వితరణ చేయగా ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారాపు చంద్రశేఖరం, ఇరుకుల్ల వీరలింగం, బండరుపల్లి చెంచారావు, దొడ్డ వేణు, మలయాళ రాజు, గురుస్వాములు అర్చకులు ఆలయ కమిటీ బృందం మేనేజర్ దేశ్ రాము, భక్తులు పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ప్రకృతి రక్షణపై ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలి

## -ప్రజా శాస్త్రవేత్త రమేష్

**నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

ప్రకృతి రక్షణపై ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజా శాస్త్రవేత్త రమేష్ అన్నారు. ఫిబ్రవరి 27న సోమశిల లో ప్రకృతిని వైజ్ఞానిక దృక్పథాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదాలతో ప్రకృతి వైజ్ఞానిక యాత్రను విజ్ఞాన దర్శిని, ది నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ సంస్థలు ప్రారంభించిన ఈ యాత్ర సోమవారం నర్సంపేటకు చేరుకుంది. తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో నర్సంపేట సమీపంలో గల విద్యా భారతి పాఠశాల లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రకృతి కవి రచయిత కాలోజీ నారాయణరావు అవార్డు గ్రహీత



జయరాజు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాలని, ప్లాస్టిక్ ను వీలైనంతవరకు నిషేధించాలని, ముఖ్యంగా తినుపదార్థాల చోట పూర్తిగా నిషేధించాలని, అలాగే ఎక్కువగా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విజ్ఞన దర్శిని ఛాతి అధ్యక్షులు టీ. రమేష్ మాట్లాడుతూ మన ఆదివాసి గిరిజనులు మొదటి శాస్త్రవేత్తలుగా సమాజానికి ఎన్నో విలువైన వస్తువులు అందించారని, శబ్ద ప్రాధాన్యం గల వాయిద్యాలు ఎన్నో తయారు చేశారని కాబట్టి పిల్లలు వైజ్ఞానిక దృక్పథం కలిగి ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరు కలిగి ఉండి దేనిని గుడ్డిగా నమ్మకూడదని, శాస్త్ర సంబంధ విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ ప్రకృతితో సైన్స్ ను మిళితం చేస్తూ మన జీవనం పయనించాలని, మంచి ఏదో చెడు ఏదో అనే విచక్షణలతో ఆలోచించి ప్రతి పని చేయాలని అందరూ జ్ఞానాన్ని సంపాదించి జీవితంలో గొప్పగా ఎదగాలని విద్యార్థులను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంగీత్ సాగర్, వైస్ ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి కౌన్సెలర్లకు సన్మానం

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి నుంచి గెలిచిన 8 మంది కౌన్సెలర్లను సోమవారం ప్రతాప రామకృష్ణ ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, రాజన్న లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పట్టణ ప్రజలు బిజెపిని ఆదరించి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ అభివృద్ధి కొరకు పాటు పడతామని అన్నారు. పాలక వర్గం అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సెలర్లు, పార్టీ సీనియర్ నాయకులు రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, పిన్నింటి హన్మండ్లు



తదితరులున్నారు.

## అత్యంత వైభవంగా పంగిడి మల్లన్న పెద్దపట్నం

**తరిగొప్పుల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలపరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామ శివారులోగల పంగిడి మల్లన్న ఆలయంలో మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం పెద్దపట్నంను అత్యంత వైభవంగా నిర్వహించారు. బెల్లం పరమేశ్వర్, బెల్లం నరసయ్య ఒగ్గు కళాబృందం పంచవర్ణాలతో మహాపెద్దపట్నాన్ని వేశారు. రాత్రంతా శివనామస్మరణలతో జాగారం చేసిన భక్తులు పెద్దపట్నాన్ని ఎక్కేందుకు ఉత్సాహం కనబరిచారు. ముందుగా ఆలయ పూజారులు, యాదవసంఘం సభ్యులు ఉత్సవవిగ్రహాలను తీసుకొనిపట్నం దాటారు. వేడుకలో గ్రామసర్పంచ్ కావటి సుధాకర్, ఉపసర్పంచ్ నీలసంపత్ హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేకలరాజు, కాసాని గాలయ్య, బుట్టిశ్రీశైలం, గట్టయ్య, కుంభం రమేష్, పెండ్లి సంపత్, కటము నరేష్, అపరాప రమేష్, గాలి బిక్షపతి, కుమార్, గాలి పోశయ్య, అపరాప



కనకయ్య, రాజు, మానుక కనకరాజు, యాదవసంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారునికి సిమెంటు అందజేత

**తుర్కపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గుజ్జవానికుంట తండా లో గుగులోతు ప్రమీల రాజేందర్ నాయక్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారునికి గ్రామ సర్పంచ్ గుగులోతు ధూప్ సింగ్ నాయక్ 10 బస్తాల సిమెంటును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల నిర్మాణం ఆగిపోకూ డదని ఉద్దేశంతో తన వంతు సహాయం అందజేసినట్టు తెలిపారు




## ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

**గంగాధర,ప్రభాత వార్త :**



మండ్నల లోని వెన్నెకపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం అభివృద్ధి కొరకు సామాజిక వేత్త తుడి లచ్చన్న యాభై వేల రూపాయలు ఆలయ కమిటీకి అందజేశారు ఈ సందర్భంగా తుడి లచ్చన్న కు శాలువా తో సత్కారించి స్వామి వారి ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ గుండవేణి లావణ్య తిరుపతి, ఉప సర్పంచ్ పిట్టల కమలాకర్, వార్డు మెంబర్స్, పద్మ మారుతీ, కవిత కొమురయ్య, రాజు, గంగరాజు, మమత రాజేందర్, నాగరాజు, నిర్మల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గుడి పేటలో రేషన్ సబ్ సెంటర్ ప్రారంభం

**మల్యాల/ ప్రభాతవార్త**



మండలంలోని గుడి పేట గ్రామంలో రేషన్ షాప్ లేక మల్యాలకు వెళ్లడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్లడంతో రేషన్ పొందుటకు సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆర్డిఓను ఆదేశించారు , దీంతో సోమవారం గుడి పేటలో రేషన్ సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయగా, ఈ మేరకు స్థానిక సర్పంచ్ శ్వేత అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ లు ప్రారంభించారు, గ్రామంలో ప్రత్యేకించి సబ్ సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల తమకు ఎంతో సౌకర్యం కలిగిందని గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ



**మల్యాల/ ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం సాయంత్రం పట్టబద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ ఈవో అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి, ఆలయంలో శ్రీ స్వామి గారికి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు, ఆయన వెంట బిజెపి నాయకులు పాల్గొన్నారు, అంతేకాకుండా, ప్రముఖ నటుడు అర్జున్ కూడా కొండగట్టుకు వచ్చి శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు,

# వెళ్ళొస్తాం భీమన్న.. సల్లంగా చూడు రాజన్న...

## -ముగిసిన మహాశివరాత్రి వేడుకలు
## -ఇంటిముఖం పట్టిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భీమేశ్వర ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన మహా శివరాత్రి జాతర వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకుని శివరాత్రి ఉపవాసాలు, జాగరణ చేశారు. స్వామివారి సన్నిధిలో మూడు రోజుల పాటు గడిపి భక్తి శ్రద్ధలను చాటారు. శనివారం ప్రారంభమైన వేడుకలు సోమవారంతో ముగిశాయి. దీంతో భక్తులు సోమవారం ఇంటికి తిరుగుముఖం పట్టారు. వెళ్ళొస్తాం భీమన్న సల్లంగా చూడు రాజన్న అనుకుంటూ నెత్తి మీద ముల్లెలతో బస్టాండ్‌కు చేరుకొని తిరుగు ప్రయాణమయ్యారు. గత కొద్ది రోజుల నుండి ఆలయ ఈవో రమాదేవి, కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బిగేతే, ఆర్డీవో, ఎఎస్పీ, సీఐ వీరప్రసాద్‌లు శివరాత్రి జాతర సమీక్షా సమావేశాల్లో తీసుకున్న పకడ్బందీ ఏర్పాట్లులలో సఫలీకృతులయ్యారు. జిల్లా యంత్రాంగం ఇక్కడ జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో ఎక్కడ పారిశుద్ధం లోపించకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందిని అలర్ట్ చేస్తూ పటిష్ట చర్యలు తీసుకున్నారు. రెండు లక్షల పైచిలుకు భక్తులు స్వామివారి సేవలో తరించారు. ఆర్టీసీ బస్సులను వేములవాడ నుండి ఇతర జిల్లాలకు, వేములవాడ బస్టాండ్ నుంచి ఆలయం వరకు సకాలంలో బస్సులను అందుబాటులో ఉంచడంతో భక్తులకు ఎక్కడ ఇక్కట్లు కలగలేదు. అదనంగా బస్టాండు లు ఏర్పాటు చేసి మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది ద్వారా మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేశారు. జిల్లా వైద్యాధికారి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జాతర జరుగుతున్న సమయంలో నిరంతర విద్యుత్ ను అందించి ఎక్కడ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా సెస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్రశాంత వాతావరణంలో జాతర దిగ్విజయంగా పూర్తి కావడంతో అన్ని శాఖల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నది

## మాజీ మునిసిపల్ చైర్ పర్సన్, 9వ వార్డు కౌన్సిలర్ రామతీర్థపు మాధవి

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నదని వేములవాడ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ 9వ వార్డు కౌన్సిలర్ రామతీర్థం మాధవి అన్నారు. వేములవాడ మున్సిపల్ లో ఎన్నికైన ఐదుగురు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ నుండి 21 వ వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం పట్ల ఆమె నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సమావేశాన్ని బహిష్కరిస్తూ బయటకు వెళ్లిపోయారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూపట్టణంలో 28వ వార్డులు ఉంటే సగం సీట్లు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవలేదనీ,కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నదని తమ పార్టీ నుండి గెలిచిన కౌన్సిలర్ నరాల శేఖర్ ను ప్రభుత్వ విప్ గా ఉండి ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్ లో చేర్చుకొని వైస్ చైర్మన్ చేశారని అన్నారు. తాను మున్సిపల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతుండగా అధికారులు




తన మైక్ కట్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాల పార్టీ అని ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సరియైన గుణపాఠం చెబుతారని అన్నారు. ఆమె వెంట కౌన్సిలర్లు వాసాల లావణ్య, ఏనుగు జ్యోతి, వెంగళ అనిత, బిఆర్ఎస్ నాయకులు రామతీర్థం రాజు, గోలి మహేష్, వాసాల శ్రీనివాస్, గోస్కుల రవి తదితరులు ఉన్నారు

# ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓట్లు వేశారు

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
## -వేములవాడ మున్సిపల్
## నూతన పాలకవర్గ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలో గతంలో ఒక్క కౌన్సిలర్ ఉన్న నేడు మున్సిపల్ పీఠం కైవశం చేసుకున్నామనీ,మొన్నటి ఎన్నికలో గత ప్రభుత్వం చేయని పనులు తాము రెండు సంవత్సరాలలో పూర్తి చేసిన పనుల గురించి చెప్తూ ఓటు అడిగమని,వేములవాడ పట్టణ ప్రజలు మేము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పట్టం కట్టారనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ మున్సిపల్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ గా పుల్కం రాజు నరాల శేఖర్ ఎన్నికైన అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారుఈ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో చేస్తున్న పనులకు ఇది పాస్ మార్కులు ఇచ్చినట్లు అయ్యిందనీ,మాపైన బాధ్యత ఇంకా పెరిగిందనీ,ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేస్తామని,రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు పోతుందనీ అన్నారు. మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూతన మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు





# వేములవాడ వార్త

## ఎన్గల్‌లో ఘనంగా శివ కళ్యాణం

భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలోని శివాలయం లో శివపార్వత్తుల కళ్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులని ప్రత్యేక వేదికపై తీసుకువచ్చి వేద మంత్రోచ్ఛనల మధ్య అర్చకులు కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గంగాధర్, గ్రామ సర్పంచ్ శోభరాణి సుధాకర్ నాయకులు కూసుంబ జనార్దన్, లింగంపల్లి తిరుపతి,పులి మనోహర్, మాదాసు ప్రసాద్, మెరుపుల గంగయ్య, గెంట్యాల రాజు, బోరుగాయ గణేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దుబాయ్‌లో జరిగిన ఫోర్ నేషన్ సెప్టో బాల్
## ఛాంపియన్ షిప్‌లో ఇండియా విజయం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి అనిల్ మరో అంతర్జాతీయ మైలురాయి దాటారు దుబాయ్ వేదికగా ఫిబ్రవరి 14 15 తేదీలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఫోర్ నేషన్ సెప్టో బాల్ ఛాంపియన్ షిప్ లో భారత జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసి బంగారు పథకాన్ని సొంతం చేసుకుంది వేములవాడ రూరల్ మండలం లోని చెక్కపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఎడపల్లి అనిల్ ఈ టోర్నమెంట్ లో భారత్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించి జట్టును అగ్రస్థానంలో నిలపడం విశేషం ఈ అంతర్జాతీయ పోటీల్లో భారత్ తో పాటు ఆతిథ్యం దేశం దుబాయ్. ఒమాన్ మరియు శ్రీలంక దేశాలు తలపడ్డాయి అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ టోర్నమెంట్లో అనిల్ తన అద్భుతమైన నైపుణ్యంతో పాటు కెప్టెన్ గా ఊహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ప్రత్యర్థి జట్లను కంగు తినిపించారు ప్రతి మ్యాచ్ లోను భారత జట్టు అధిపత్యాన్ని ప్రదర్శిస్తూ చివరకు ఫైనల్లో ఘన విజయం సాధించి స్వర్ణ పథకాన్ని ముద్దాడింది గ్రామీణ స్థాయి నుంచి క్రీడలో రాణిస్తూ స్వశక్తితో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఎడపల్లి అనిల్ ప్రయాణం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా తెలుస్తుంది వేములవాడ మండలం చెక్కపల్లి వంటి చిన్న గ్రామం నుండి వెళ్లి మీరు దుబాయ్ వంటి అంతర్జాతీయ వేదికపై దేశ జెండాను ఎగరవేయడమే కాకుండా దేశానికి నాయకత్వం వహించడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణంగా మారింది అనిల్ సాధించిన ఈ విజయంతో చెక్కపల్లి గ్రామంలో సంబరాలు మిన్నంటాయి క్రీడాకారులు గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకుంటూ స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు

# మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఓడ్నాల శ్రీనివాస్

## వైస్ చైర్మన్ గా ముస్కుల సహేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

మంథని ప్రభాతవార్త:




మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా ముస్కుల సహేందర్ రెడ్డిని కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నిక కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆర్డిఓ సురేష్ ఆధ్వర్యంలో ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. 13 మంది కౌన్సిలర్లకు 11 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కి చెందినవారు ఉండటం తో చైర్మన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. చైర్మన్ గా శ్రీనివాస్ ను 4వ వార్డు కౌన్సిలర్ మద్దికట్ల స్రవంతి ప్రతిపాదించగా 9వ వార్డ్ కౌన్సిలర్ నిహారిక బలపరిచారు. అదేవిధంగా వైస్ చైర్మన్ గా ముస్కుల సహేందర్ రెడ్డిని 1వ వార్డ్ కౌన్సిలర్ కుర్రు లింగయ్య ప్రతిపాదించగా 10వ వార్డు కౌన్సిలర్ పెంటరీ రాజు బలపరిచారు. ఇతరులు ఎవరు నామినేషన్ వేయక పోవడం తో చైర్మన్ గా ఒడ్నల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ గా ముస్కుల సహేందర్ రెడ్డి ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. అనంతరం వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లతో ఎన్నికల అధికారులు గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి శ్రీపాద రావు విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తర్వాత అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి, గాంధీచౌక్ లో గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ముఖ్య అతిథిగా పాల్గొనగా, మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీరామ్ పట్ల సంతోషిని, ఆకుల కిరణ్ , అజీమ్ ఖాన్, కొత్త శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో ప్రజల అండదండలతో తాను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైనానని మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు .



# మంథని మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

## టీపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపల్ గా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో తీర్చిదిద్దుతామని టీపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలో మునిసిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం అనంతరం నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు ర్యాలీలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దివంగత శ్రీపాద రావు విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మంథని ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత హంగులతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని నమ్మకంతో ప్రజలు మంథని మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం జరిగిందనీ అన్నారు ఈ విజయానికి అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, ప్రతి కార్యకర్తకు మంథని మున్సిపల్ ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ముత్తారంలో యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రంలో యాదవ సంఘం, యాదవ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత యాదవ మహాసభ ముత్తారం మండల అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, మండల యువత అధ్యక్షులు చెల్కల యుగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం ఐక్యతను పెంపొందించడం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని, ముఖ్యంగా విద్య, ఉపాధి రంగాల్లో పురోగతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు మారేడుగొండ రాజన్న, బక్కతట్ల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మరియు కేషనపల్లి ఉపసర్పంచ్ సింగనవేన సదయ్యతో పాటు నూనేటి కృష్ణ, తాత పోచమల్లు, రవికుమార్, మారేడుగొండ సమ్మయ్య, టి.తిరుపతి, పెద్ద రాజమల్లు, కిరణ్, రాజశేఖర్, దేవేందర్ పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి శిక్షణ తరగతులకు మర్రిగడ్డ సర్పంచ్

చందుర్తి ప్రభాతవార్త:



హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లోని పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించే జాతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ తరగతులకు చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామ సర్పంచ్ దూది మనీషా శ్రీనివాసరెడ్డి సోమవారం తరలి వెళ్లారు.ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన జిల్లాలోని చందుర్తి మండలం మర్రిగడ్డకు చెందిన సర్పంచ్ దూది మనీషా, ముస్తాబాద్ మండలం గూడూరు సర్పంచ్ సిహెచ్. సునిత, వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామ సర్పంచ్ ఎస్.రాజేశ్వరి, గంభీరావుపేమండలం దేశాయిపేట గ్రామ సర్పంచ్ జి.పద్మ, తంగళ్లపల్లి మండలం చింతలఠాణా సర్పంచ్ జి.అనసూయలు ఈ శిక్షణ తరగతులకు తరలి వెళ్లారు. ఈ శిక్షణ తరగతుల్లో గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు,ఆర్థికస్థితిని మెరుగు పరచడం, మౌళిక సదుపాయాలు కల్పించడం, ఉపాధి అవకాశాలను పెంపొందించడం,పేదరిక నిర్మూలన వంటి వాటిపై అవగాహన కల్పించనున్నట్లుతెలిపారు. హైదరాబాద్లోని రాజేంద్రనగర్ లో ఈనెల 19 వ తేది వరకునిర్వహించే శిక్షణ తరగతుల్లో జిల్లాలోని ఐదుగురు సర్పంచ్ లుహాజరవుతున్నారు. ముఖ్యంగా మహిళా సాధికారత పై శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

# మంథని వార్త



## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

### ఎం.పీ.ఓ మోతే సమ్మి రెడ్డి

రామగిరి ప్రభాతవార్త:



వేసవి కాలం ప్రారంభవుతుంది, గ్రామాలలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎం.పీ.ఓ మోతే సమ్మిరెడ్డి అన్నారు. రామగిరి ఎం.పీ.ఓ గా విధుల లో చేరిన ఆయన సోమవారం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. పంచాయతీ సెక్రెటరీ లు, సర్పంచుల సహకారంతో పారిశుద్ధం పనులలో లోపం లేకుండా చూడాలని కోరారు. గ్రామపంచాయతీలలో తీర్మానాలు, రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. సెక్రెటరీలు విధులకు సరిగ్గా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన ఎం.పీ.ఓ ను సన్మానించిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యా లయంలో సోమవారం రామగిరి ఎం.పీ.ఓ మోతే సమ్మిరెడ్డిని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సన్మానిం చారు.ఈయన సుల్తా నాబాద్ నుండి డిప్యూటేషన్ పై రామగిరి మండలానికి బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, సిబ్బంది గుండ రాదయ్య, కండె సంజీవ్, బూత్కూరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కన్నాల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని కన్నాల గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామిని సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు బాగుండాలనీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని స్వామివారిని ప్రార్థించారు. ఆయన వెంట కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య, నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సాంబశివుని రథోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

బుగ్గారం ప్రభాతవార్త:

బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సంతాన యుక్త సాంబశివుని రథోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది మండలం పరిసర గ్రామాల నుంచే కాకుండా సమీప పట్టణాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రథంలో స్వామివారిని వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ చుట్టు , రథం ముందుగా భజన బృందాలు భక్తి గీతాలు ఆలపించగా, మహిళలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ రథోత్సవం లో స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమారు తో పాటుగా మాజీ జడ్పీటీసీ భాదినేని రాజేందేర్, గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్  పాల్గొని ప్రతేక పూజలు నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. చిన్నారులు శివా తాండవం ఆటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం ప్రత్యేక పుష్పాలంకరణలు, శోభాయమాన దీపాలంకరణలు ఆలయానికి మరింత శోభను చేకూర్చాయి. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, అన్నప్రసాదం, పార్కింగ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు. స్వచ్ఛత కోసం ప్రత్యేక బృందాలను నియమించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం స్థానిక పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. భక్తుల 'హర హర మహాదేవ' నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. మహోత్సవాల ముగింపు సందర్భంగా మహా మంగళహారతి, ప్రత్యేక అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు





నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మసర్తి రాజిరెడ్డి, గురు స్వాములు కట్కూరి ఆంజనేయులు, కొత్తపెల్లి గంగాధర్, పొలంపెల్లి మల్లేశం, అది రమేష్, గోశాల నిర్వహకులు ఆగస్థ మహారాజ్, ఆలయ పూజారులు సాత్పడి రంగయ్య, పెరంబుదురు రామకృష్ణ, నాగునూరి నర్సాగౌడ్, శివ దీక్ష స్వాములు, పోచమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పాలక వర్గం, హమాలీ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి వార్త

### గల్ఫ్ సేవాసమితి నూతన అధ్యక్షుడిగా జంగ రమేష్

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం గల్ఫ్ సేవాసమితి నూతన అధ్యక్షుడిగా జంగ రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇతర దేశాలలో నివసిస్తున్న గల్ఫ్ కార్మికుల కొరకు కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు, కార్మికుల సమస్యల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కమిటీ కృషి చేస్తోంది అని తెలిపారు. ఉపాధ్యక్షులు జక్కుల సురేష్, సుంకం గంగారెడ్డి, కోశాధికారి నగునూరి సత్తయ్య, సాన మల్లేశం, ప్రధాన కార్యదర్శులు ఎండి అజ్జు, జక్కుల అమరేందర్, కార్యదర్శులుగా పోగుల అంజయ్య, సిరిమల్లె శ్రీనివాస్, నగునూరి జగన్, సిరిమల్లె సురేష్, క కొడిమ్యాల తిరుపతి, ఏలేశ్వరం నందయ్య, పోగుల రాజేష్, విలాసాగరం ప్రశాంత్, ఎడ్ల శేఖర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ గత ఆరు సంవత్సరాలుగా కొనసాగుతుందని ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి ఎన్నుకోవడం జరుగుతుందని గ్రూప్ వ్యవస్థాపకుడు బత్తిని మహేష్ తెలిపాడు.

### శివుని విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి

ప్రభాతవార్త, పెగడపల్లి:



మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ చౌరస్తాలో శివుని విగ్రహాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. శివరాత్రి పర్వదిన సందర్భంగా  నందగిరి గ్రామానికి చెందిన గాజుల గంగ మల్లేశం సుమలత కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఏర్పాటు చేయగా మంత్రి ఆవిష్కరించి పూజలు చేశారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, నాయకులు సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, మందపల్లి అంజయ్య, బండారి శ్రీనివాస్,  సురకంటి సత్తిరెడ్డి, గాజుల రాకేష్, ఇస్లావత్ రవి నాయక్ , చెట్ల కిషన్, గర్వందుల రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వేముల నాగలక్ష్మి

### వైస్ చైర్మన్‌గా ఇందారపు రామయ్య

ధర్మపురి, ప్రభాతవార్త:





ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నూతన పాలకవర్గం కొలువుదీరగా, మున్సిపల్ చైర్ పర్సన్‌గా వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ గా ఇందారపు రామయ్య లు ఎన్నికయ్యారు. పోలింగ్ నిర్వహించిన అనంతరం క్యాంప్ కు తరలి వెళ్లిన కాంగ్రెస్ కౌన్సిలర్లు సోమవారం ఉదయం 11.30 కు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. వీరితో పాటు రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ  మంత్రి అడ్లూరి  లక్ష్మణ్ కుమార్ హాజరుకాగా, కార్యాలయంలో ఆర్డీవో మధుసూదన్ సమక్షంలో కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. నాగలక్ష్మి    మ్ర ని చైర్ పర్సన్‌గా ఒజ్జల లక్ష్మణ్ ప్రతిపాదించగా, అయ్యోరి వేణుగోపాల్ బలపరిచారు. అలాగే వైస్ చైర్మన్‌గా ఇందారపు రామయ్య ను ప్రవీణ్ ప్రతిపాదించగా, విజయ్ బాబు బలపరిచారు. సభ్యులందరూ ఆమోదించడంతో వీరిద్దరూ ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ నాగలక్ష్మి    మ్ర మాట్లాడుతూ తనపై నమ్మకముంచి చైర్పర్సన్ గా అవకాశం కల్పించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మపురి పట్టణ అభివృద్ధి కోసం అందరి సహకారంతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా రథోత్సవ వేడుకలు

### పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని లొత్తు నూరు, రాపల్లి గ్రామాల్లో సోమవారం రథోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణలతో గ్రామాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయాయి. మండలంలోని లొత్తునూరు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, రాపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని ఉత్సవ విగ్రహాలను రథంపై ప్రతిష్ఠించి గ్రామంలో ఘనంగా ఊరేగించారు. శివ దీక్ష పరులు, మహిళలు శివనామ స్మరణ చేస్తూ భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ రథాన్ని లాగుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా భక్తులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు రేగొండ సత్యనారాయణ, గండ్ర రామారావు, సర్పంచులు ఆకుల సుమన్ గౌడ్, బుర్ర సంధ్యారాణి భూమయ్య, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, శివదీక్ష స్వాములు పాల్గొన్నారు.

## దేశ రాజధానిలో ప్రతిభ చాటిన కళాకారులకు ఘన సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గొల్లపల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులు ప్రతిభ చాటడంతో సోమవారంగ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు. ఇటీవల నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారులు తమ కళాప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. గ్రామానికి చెందిన కళాకారులు దేశ రాజధానిలో ప్రదర్శన ఇవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒగ్గు కళాకారులు దీకొండ రాయమల్లు, రాజశేఖర్, రాము, రాజు, అరవింద్ లను  ఘనంగా సన్మానించారు. దేశ స్థాయిలో గ్రామ కళాకారులు ప్రతిభ చాటడం గ్రామానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజం పోశవ్వ, ఉపసర్పంచ్ బుచ్చవ్వ లింగయ్య, రాజం తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివరాత్రి సంబరాల్లో క్రీడా సందడి

### ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

గొల్లపల్లి-ప్రభాతవార్త:

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బీమ్‌రాజుపల్లి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలు గ్రామంలో క్రీడా ఉత్సాహాన్ని నింపాయి. స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన టోర్నమెంట్‌కు గ్రామ యువకులు, బాలురు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం నాలుగు జట్లు తలపడగా ఫైనల్ పోటీలో బొమ్మెన ఆకాష్ జట్టు విజేతగా నిలవగా, రేవెల్ల లక్ష్మణ్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. గెలుపొందిన జట్లకు సర్పంచ్ కొలగాని శ్రీలతగంగాచారి, ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ బొమ్మన కుమార్ ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు



# వేములవాడ మున్సిపల్ కాంగ్రెస్ కైవసం...

## ◆ చైర్మన్‌గా పుల్కం రాజు
## ◆వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ ఎన్నిక

వేములవాడ, ప్రభాతవార్త:




వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ ఎన్నికయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ప్రక్రియ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. మున్సిపల్ ఎన్నికలలో మొత్తం 28 వార్డులకు కాంగ్రెస్ పార్టీ 13 సీట్లను గెలుచుకోగా, బిజెపి 8, బిఆర్ఎస్ 5 సీట్లను, ఇండిపెండెంట్లు 2 సీట్లను గెలుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన 13 సీట్లతోపాటు స్వతంత్రులుగా గెలిచిన ఇద్దరు అభ్యర్థులను కౌంటింగ్ ముగిసిన వెంటనే క్యాంప్‌కు తరలించారు. స్వయంగా ఎమ్మెల్యే వెంబడి ఉండి క్యాంప్‌ను నడిపించారు. సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ఉండటంతో క్యాంప్ నుంచి బస్సులో బయలు దేరి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. ఉదయం 11:30కల్లా బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సెలర్లు కార్యాలయంలోకి చేరుకోవడంతో ఎన్నికల ప్రక్రియను ఆర్డీఓ రాధాబాయి ప్రారంభించారు. ముందుగా సభ్యులందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తదనంతరం చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. బిజెపి నుంచి 8 మంది అభ్యర్థులు హాజరయ్యారు. బిఆర్ఎస్ నుంచి నలుగురు సభ్యులు హాజరయ్యారు. చైర్మన్ అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సెలర్ మమత పల్కం రాజును ప్రతిపాదించగా, కౌన్సెలర్ తూం మధు బలపరిచారు. చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజుకు ఆ పార్టీ 13 మంది కౌన్సెలర్లతోపాటు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు, ఒక బిఆర్ఎస్ కౌన్సెలర్ మద్దతు తెలుపుతూ ఎక్స్ అఫీషియో ఓటుతో 17 మంది కౌన్సెలర్లు చేతులు లేపడంతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్‌గా రాజును ఆర్డీఓ రాధాబాయ్ చైర్మన్‌గా ప్రకటించింది. బిజెపి నుంచి బలపరిచిన శ్రీనివాస్ అభ్యర్థికి ఆ పార్టీ ఎనిమిది మంది అభ్యర్థులు మద్దతు




ఉండటంతోచైర్మన్‌గా నిలువ లేకపోయింది. బిఆర్ఎస్ కౌన్సెలర్లు ఎన్నికను వ్యతిరేకిస్తూ బైకాట్ చేసి సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. మొత్తం 28 సభ్యులు ఎక్స్ అఫీషియో ఎమ్మెల్యే ఓటుతో మొత్తం సభలో 29 మంది ఉండగా, నలుగురు బిఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేయడంతో సమావేశంలో 25 మంది సభ్యులు ఉన్నారు. 25 మంది సభ్యులతో ఎన్నికను నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మణ్‌కు ఎన్నిక నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ నుంచి నరాల శేఖర్‌ను ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ప్రతిపాదించి బలపరచగా, ఆయనకు కాంగ్రెస్ పార్టీ 13 మంది సభ్యులు ఎక్స్ అఫీషియో ఓటు, ఇద్దరు స్వతంత్రులతో కలిపి 17 మంది మద్దతు తెలుపుతూ ఆయన వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. బిజెపి నుంచి కుమ్మరి శంర్‌ను ఆ పార్టీ కౌన్సెలర్ ముత్యం వైస్ చైర్మన్‌గా బలపరచగా యనకు 8 మంది మద్ధతు పలకగా మెజారిటీ లేకపోవడంతో ఎన్నిక కాలేదు. దీంతో వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్‌ను ఎన్నికల అధికారులు ప్రకటించారు. గత కొద్ది రోజులుగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికపై అనేక ఊహాగానాలు ఉత్కంఠ నెలకొనగా సోమవారం జరిగిన ఎన్నికతో ఉత్కంఠకు తెరపడింది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌గా గెలిచిన రాజు, శేఖర్లు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి పాటు పడుతామని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్‌లోని అన్ని వార్డులలో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. మా ఎన్నికలకు సహకరించిన తోటి కౌన్సెలర్లు, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లను మున్సిపల్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎలక్షన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పక్కాగా పారిశుద్ధ్య పనులు పూర్తి చేయించాలి

– ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, ప్రభాతవార్త:

మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణంతోపాటు జాతర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పక్కాగా పూర్తి చేయించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడలోని శివార్చన స్టేజీ, ఇతర పరిసర ప్రాంతాల్లో ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చెత్తా చెదారం నిలువ ఉండకుండా, ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. చెత్త తరలించే ట్రాక్టర్, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, నీటిని సరఫరా చేయాలని సూచించారు. బీమేశ్వర సదన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. శ్రీ భీమేశ్వర స్వామి, బద్ధిపోచమ్మ ప్రసాదం కౌంటర్లు, ఇతర ప్రదేశాల్లో భక్తుల రద్దీని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలన



డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, తహశీల్దార్ జయంత్ కుమార్, ఎల్డీఎం మల్లికార్జున్ రావు తదితరులున్నారు.

# అనుభవానికి పట్టాభిషేకం

## -పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూగిళ్ల మల్లయ్య
## -వైస్ చైర్మన్‌గా ముస్కాన్ నాజ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:




అనుభవానికి పట్టాభిషేకం చేస్తూ పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠంపై నెలకొన్న సందిగ్ధతకు కాంగ్రెస్ పార్టీ తెరదించింది. భారీ మెజార్టీతో విజయఢంకా మోగించిన హస్తం పార్టీ, తన చైర్మన్ అభ్యర్థిగా అత్యంత అనుభవ జ్ఞుడైన నూగిళ్ల మల్లేష్ (మల్లన్న) పేరును ఖరారు చేయడంతో సోమవారం ఆయన అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో 2014 నుండి 2019 వరకు వైస్ చైర్మన్‌గా పనిచేసిన అపార అనుభవం, నియోజకవర్గ నాయకత్వంతో ఉన్న దృఢమైన సంబంధాలు మల్లన్నను ఈ రేసులో అగ్రభాగాన నిలబెట్టాయి. ప్రస్తుతం 21వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన ఆయనకు పట్టణ అభివృద్ధిపై ఉన్న స్పష్టమైన అవగాహనే ఈ విజయానికి ప్రధాన కారణమైంది. రాజకీయాల్లో మల్లన్న ప్రస్థానం ఎంతో నిబద్ధతతో కూడుకున్నది. మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కాలం నుండి, ప్రస్తుత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు వరకు ఆయనకున్న సన్నిహిత సంబంధాలు మల్లన్నకు పూర్తిస్థాయిలో కలిసొచ్చాయి. ఎమ్మెల్యే ఆశీస్సులు మెండుగా ఉండటంతో పార్టీలో ఏకాభిప్రాయం కుదిరింది. మున్సిపల్ ఎన్నికల్లో 36 వార్డులకు గాను కాంగ్రెస్ 27 స్థానాలను కైవసం చేసుకుని రికార్డు విజయాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎటువంటి రాజకీయ సమీకరణాలు తలెత్తకుండా గెలిచిన కౌన్సిలర్లను ముందే క్యాంపునకు తరలించిన అధిష్టానం, సోమవారం ఉదయం పక్కా వ్యూహంతో ఎన్నిక ప్రక్రియను పూర్తి చేసింది. పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో నూగిళ్ల మల్లయ్య చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయగా, వైస్ చైర్మన్‌గా ముస్కాన్ నాజ్ బాధ్యతలు చేపట్టారు. సంఖ్యాబలం పరంగా కాంగ్రెస్ తిరుగులేని స్థితిలో ఉండటంతో ఈ ఎన్నిక కేవలం లాంఛనంగానే ముగి సింది. మల్లన్న సారథ్యంలో పెద్దపల్లి మున్సిపాలిటీ కొత్త పుంతలు తొక్కుతుందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా నూతన చైర్మన్ నూగిళ్ల మల్లయ్య భావోద్వేగంతో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టిన నాకు, మున్సిపల్ పీఠాన్ని అప్పగించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, గతంలో వైస్ చైర్మన్‌గా పనిచేసిన అనుభవంతో, పెద్దపల్లి పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దు తానని, ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తామని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పారదర్శకమైన పాలన అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# కన్నుల పండువగా కల్యాణ మహోత్సవం

## -మామిడిపల్లిలో ఘనంగా శివపార్వతుల కల్యాణం
## -శాశ్వత అన్నదాత కమిటీతో భక్తులకు అన్నదానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీమహాదేవ శివాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం అత్యంత కన్నులపండువగా నిర్వహించారు. అలయ కమిటీ అధ్వర్యంలో కల్యాణ వేదికను మామిడి తోరణాలు, రంగురంగుల పూలతో అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, విజయ దంపతులు స్వామివారికి తీసుకువచ్చిన పట్టువస్త్రాలతో అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్‌లు ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలను అలంకరించారు. అనంతరం స్వామివారి ఎదుర్కొలు ఘట్టాన్ని నిర్వహించి, భక్తుల జేజేధ్వానాల మధ్య మంగళవాయిద్యాలు, మేళాతాళాలు, వేదమం త్రోచ్చరణా లతో ఉత్సవమూర్తులను కల్యాణ మండపానికి తీసుకువెళ్లి ఆశీనులు చేశారు. అలయ కమిటీ సభ్యులు, స్వామివారి వైపు, వేదాపండితులు అమ్మవారి వైపు ఉండి స్వామివారి కల్యాణ తంతును నిర్వహించారు. అనంతరం వేదామంత్రోచ్చరణ, భక్తుల శివనామస్మరణ మధ్య స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యాధారణ చేశారు. ఈ కల్యాణ వేడుకకు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. భక్తులు వెంట తెచ్చుకున్న కట్నాకానుకలను స్వామివారికి సమర్పించి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఆలయ కమిటీ, శాశ్వత అన్నదాత ఆలయ కమిటీ సహకారంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాశ్వత దాతలకు ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి, ప్రసాదాన్ని అందజేశారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మల్లారెడ్డి, శాశ్వత అన్నదాత ఆలయ కమిటీ తీపిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి , అర్చకులు బాపురెడ్డి, మాజీ సర్పంచ్‌లు పన్నాల విజయ, కొక్కుల భారత, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

